Published from Kadapa RNI NO:APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com

ప్రజాభూమి కావలెను ప్రజాభూమి
లోకల్ RNI కలిగి ప్రతిరోజు ప్రింటింగ్ అవుతున్న ప్రజాభూమి దినపత్రికకు కడప జిల్లాలో జిల్లా బ్యూరో ఇంచార్జ్ ,మైదుకూరు, బద్వేలు, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, కమలాపురం నియోజకవర్గాలకు నియోజకవర్గ ప్రతినిధులు కావలెను.
ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించండి. చీఫ్ ఎడిటర్
95021 16677

కడప KADAPA | సంపుటి:01 Vol.No.01 | సంచిక:277 Issue No.277 | గురువారం Thursday | జులై 24, 2025 24 July 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor: Ankireddypalle Ramamohan Reddy | పేజీలు :8 Pages 8 | వెల: 3 రూ Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

# రాయడానికే సిగ్గనిపిస్తోంటే.. ?

**మాటల్లో నీతి చేతల్లో నీతి లేని ఓ నేతాజీ...**
**మహేషుడు వచ్చాడు... మూట సర్దుకుని పోతాదంట...?**
**ఆపై ఆపై అధికారి పర్వాలేదని చెబుతారట...**
**ఇక అంతే అక్రమ నిర్మాణాలు అమాంతంగా నిర్మితమవ్వడం**
**ఇదేనా పట్టణ ప్లానింగ్ విభాగ అధికారుల తీరు...**
**అసలు సిటీ ప్లానర్ అయితే చాలా నిక్కచ్చిగా ఉంటారంటా...?**
**పురపాలక కమిషనర్ కు ఇవేమీ పట్టవట...**
**డీసీపీ ఉన్నా ధర్మాన్ని చక్కగా పాటిసారంట...**
**అందుకే అవినీతి నిరోధక శాఖ ఆనాడు వచ్చిందట...**
**అక్షరాల లచ్చలు పుచ్చుకున్న అడిగేవారు లేరని అక్కడి టాక్...**
**ఎన్ని రాతలు రాసుకున్న కట్టిన అక్రమ గోడల ఇసుక రాలదంట...**
**అందరికీ అన్ని అందించామని అంటుండడం అలవాటయ్యే ...**
**కొమ్ముల వల సెంటర్ అంబికా టీ స్టాల్ పక్కన కొత్త బిల్డింగ్ ఎంత బాగా నిర్మిస్తున్నారో...**
**ఇదేమరి బెజవాడ పశ్చిమ నియోజకవర్గ టౌన్ ప్లానింగ్ అధికారుల గొప్పతనం...**

(రామమోహన్ రెడ్డి)

మితిమీరిన అవినీతి ,డబ్బుమీద కాంక్ష పదవీ బాధ్యతల విస్మరణ కాసులిస్తే ఏ కట్టడం అక్రమ మైనా సక్రమము చేసి తమ ఖజానా నింపుకోవడానికి ఎన్నో కుట్రలు చేస్తూ కార్పొరేషన్ ప్రజలు కట్టే సొమ్ము జీతాలు తింటూ అదే కార్పొరేషన్ ఖాజానాకు గండి కొడుతున్న ఈ కార్పొరేషన్ లోని అధికారుల తీరు చూస్తుంటే రోజు రాయడానికే సిగ్గనిపిస్తోందని చెప్పాల్సి రావడం ఇక్కడి ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యమనుకోవాలా లేక ఇంకేదయినా అనేది అర్థం కావడం లేదు.నవ్వి పోదురు గాక నాకేల సిగ్గు అన్న చందాన నాలుగు కాసుల కోసం నమ్మిన న్యాయన్ని నడివీధుల్లో అంగడి సరుకుల్లా చేసి అందిన కాడికి అక్రమంగా దోచుకుని కళ్లెదుటే వెలుస్తున్న అక్రమ బీల్డింగ్ నిర్మాణాలను ఆపవలసిన అధికారులు అవైపు కన్నెత్తి చూడకుండ ఉంటున్నారనే విమర్శలు బహిరంగంగానే వినిపిస్తుంటే ఇదేమి ప్రభుత్వం... వీరేమి ప్రబుత్వ అధికారులని ఆచర్య పరుస్తుంది అక్కడి ప్రజలను..అమరావతి రూపశిల్పీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజధాని అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో రాజధానికి అనుసంధానంగా ఉన్న విజయవాడ నగరం కూడా శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. అందులో భాగంగా అనేక నిర్మాణాలు చేపడుతూ ఉన్నారు. అయితే ఏ నిర్మాణం ఎలా చేపట్టాలనే విధి విధానాలు రూపొందించి అందుకు తగ్గ అనుమతులు ఇవ్వడానికి కార్పొరేషన్ పరిధిలో పట్టణ ప్రణాళిక విభాగం అనేది ఉంది.కేవలము ఈ నిర్మాణాల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూసేందుకు ఒక అధికార వ్యవస్థ ను ఏర్పాటు చేసి హాయిగా ఏసీ గదుల్లో కూర్చో బెట్టి లక్షల రూపాయలు జీతాలు చెల్లిస్తున్నారు. అయితే ప్రభుత్వం ఇచ్చే జీతం



సరిపోక ఎంత బాధలు పడుతున్నారో తెలియదు గాని నిర్మాణాలను సక్రమం చేయాల్సిన ఈ అధికారులు అక్రమం చేస్తూ అప్పనంగా దోచుకుతింటున్నారు.అందుకు నిదర్శనం గా నిర్మిత మైన ,నిర్మితమవుతున్న కట్టడాలను చూస్తే అట్లే అర్ధమవుతుంది. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని వన్ టౌన్ కొమ్మలవల సెంటర్ అంబికా టీ స్టాల్ పక్కన నిర్మాణం చూస్తె సంబందిత టౌన్ ప్లానింగ్ అధికారుల తీరు అట్లే అర్దవుతుంది.

మిగతా 2లో..

# మురళీ గౌడ్.. మురళీ గౌడే..



**బిల్డల్ అంజిబాబు అంతా బాగా చూసుకున్నాడో....**
**లేదో మరి..**
**ఆ చూసే ఉంటాడు లే**
**అందుకే ఆ బిల్డింగ్ అంతస్తులు అలా లేస్తున్నాయి...**
**ఓ ప్రదీప్... ఓ మహేశ్వరీ...ఓ మురళీ గౌడ్ ఉండగా...**
**ఆ బిల్డింగ్ కు దిగులేల..అంజి బాబు ను ఆపేవారెవరూ...!**
**కార్పొరేటర్ ...కార్పొరేటర్ గారే..**
**కాసులుంటే అక్కడ ఆ బిల్డింగ్ కు చైతన్యం ఎలాగూ వస్తది...**
**ఇది భవానిపురం వర్క్ షాప్ రోడ్డు లో నిర్మాణా ల తీరు...**
**ఇన్ని రకాల అండ అంజిబాబు కు ఉండగా ఆ బిల్డింగ్ ఆపే వారెవరు రారుగా..**
**ఇక ఈ అక్రమ నిర్మాణాలకు అడ్డే ఉండదుగా...**
**ఈ అధికారుల అవినీతికి అడ్డు అదుపూ ఉండదుగా...**
**ఇదెక్కడి అన్యాయమో...**

పూర్తి వివరాలు ...
మీ ప్రజాభూమి లో..



# కూటమి ప్రభుత్వంలో దేశంలోనే అతిపెద్ద లిక్కర్ స్కాం


## రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్‌లో రిమాండ్‌లో ఉన్న ఎంపీ మిథున్ రెడ్డికి మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పరామర్శ

ప్రజాభూమిప్రతినిధి,రాజమహేంద్రవరం:

ఈ ఏడాది కాలంలోనే చంద్రబాబు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం దేశంలోనే అతిపెద్ద లిక్కర్ స్కాంకు తెరతీసిందని మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మండిపడ్డారు. రాజమహేంద్రవరం మాజీ హోంమంత్రి తానేటి వనిత, మాజీ ఎంపీ మార్గాని భరత్ లతో కలిసి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న ఎంపీ మిథున్ రెడ్డిని కలిసి పరామర్శించారు. అనంతరం జైలు బయట మీడియాతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్‌గా మార్చి, నిత్యం అవినీతి సొమ్ముతో జేబులు నింపుకోవడంలోనే చంద్రబాబు నిమగ్నమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మిగతా 2లో..

# విశాఖకు మరికొన్ని ప్రతిష్టాత్మక సంస్థలు



**రూ.20 వేల కోట్ల పెట్టుబడులకు 9వ SIPBలో ఆమోదం**
**4 కంపెనీల ద్వారా 50 వేల మందికి ఉపాధి, ఉద్యోగాలు**
**ప్రతిష్టాత్మక సంస్థల రాకతో విశాఖ ఇమేజ్ పెరుగుతుందన్న నారా లోకేష్**
**భవిష్యత్ పెట్టుబడులకు, అవసరాలకు తగ్గట్లుగా విశాఖ మాస్టర్ ప్లాన్ ఉండాలన్న సిఎం**
**మౌలిక వసతులకు లోటు లేకుండా ప్రణాళికలు అమలు చేయాలని సిఎం ఆదేశం**
**రూ.16,466 కోట్లతో సిఫి డేటా సెంటర్ ఏర్పాటు**

2




## ఏడాదిలోగా 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు సాధిస్తాం - సీఎం చంద్రబాబు

## కేంద్రం త్వరగా బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదిస్తే ఎన్నికలు నిర్వహిస్తాం: రేవంత్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-



కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లును త్వరగా ఆమోదిస్తే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కులగణన సర్వే ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లును రూపొందించినట్లు చెప్పారు. అసెంబ్లీ ఆమోదించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించామని తెలిపారు.ఈ బిల్లు ఆమోదం కోసం కేంద్రంలోని విపక్ష కూటమి నేతలను కూడా కలిసి మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. రిజర్వేషన్ల బిల్లు అంశంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. తెలంగాణలో సెప్టెంబర్ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అందుకే కేంద్రం త్వరగా బిల్లును ఆమోదించాలని కోరారు. రిజర్వేషన్ల అంశంపై బీజేపీ నాయకత్వం ద్వంద్వ వైఖరిని అవలంబిస్తోందని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లకు అసెంబ్లీలో మద్దతు ఇచ్చి ఇప్పుడు మరోలా మాట్లాడుతున్నారని ఆరోపించారు. రిజర్వేషన్ల నుంచి ముస్లింలను తొలగించాలని కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ అంటున్నారని, కానీ బీజేపీ పాలిత రాష్ట్రాలకు ఒక న్యాయం, తెలంగాణకు మరో న్యాయం ఉంటుందా? అని ప్రశ్నించారు.ఉత్తరప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్రలలో ముస్లిం రిజర్వేషన్లను తొలగించాకే బీజేపీ నేతలు తెలంగాణ గురించి మాట్లాడాలని డిమాండ్ చేశారు. కులగణన సర్వేలో వ్యక్తుల వ్యక్తిగత అభిప్రాయాలను పేర్కొనలేదని అన్నారు.

మిగతా 2లో..

## ట్రంప్ వ్యాఖ్యలపై మరోసారి కేంద్రానికి రాహుల్ గాంధీ ప్రశ్న

న్యూఢిల్లీ:భారత్ - పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణకు తానే ఒప్పించానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటివరకు పాతికసార్లు చెప్పారని, దీనిపై కేంద్ర ప్రభుత్వం వివరణ ఇవ్వాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. పార్లమెంటు ప్రాంగణంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కేవలం కాల్పుల విరమణ మాత్రమే కాదని, చర్చించాల్సిన అంశాలు చాలా ఉన్నాయని అన్నారు."కేంద్రం ఏమని చెబుతుంది? ట్రంప్ కాల్పుల విరమణ చేయించారని చెబుతుందా? కానీ అలా చెప్పలేరు. అయితే అదే నిజం. ఇది కేవలం కాల్పుల విరమణ వరకే కాదు, మనం చర్చించాల్సిన చాలా పెద్ద సమస్యలు ఉన్నాయి. కాల్పుల విరమణ చేయించినట్లు 25 సార్లు ట్రంప్ చెప్పారు. అసలు ట్రంప్ ఎవరు? అది ఆయన పని కాదు కదా, ప్రధానమంత్రి సమాధానం ఇవ్వడం లేదు" అని రాహుల్ గాంధీ అన్నారు. భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించామని మంగళవారం కూడా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి అన్నారు. ఈ ఘర్షణలో ఐదు విమానాలు కూలి పోయినట్లు చెప్పారు. కాకపోతే, ఏ దేశానివో మాత్రం వెల్లడించలేదు. ఈ ఘర్షణ అణుయుద్ధం వరకు వెళ్లలేదని అన్నారు.



ప్రజాభూమి

## కేంద్రం త్వరగా బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదిస్తే ఎన్నికలు నిర్వహిస్తాం: రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

తమకు ఏ కులం లేదని 3.99 శాతం మంది చెప్పారని ముఖ్యమంత్రి అన్నారు. కులగణన సర్వే డేటాను ఆయా పార్టీల ముందు, అసెంబ్లీలో పెడతామని అన్నారు. తాము కల్పించే రిజర్వేషన్లలో మత ప్రస్తావన లేదని స్పష్టం చేశారు. పది శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో 50 శాతం నిబంధన దాటిపోయిందని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు అడ్డురాని నిబంధనలు బీసీ రిజర్వేషన్లకు అడ్డు వస్తున్నాయా? అని ధ్వజమెత్తారు.

కేంద్ర పదవుల్లోనూ బీసీలకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. గతంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బీసీని తొలగించారని, ఇప్పటికే దత్తాత్రేయను గవర్నర్ పదవి నుంచి తొలగించారని ఆయన అన్నారు. దత్తాత్రేయకు ఉపరాష్ట్రపతి పదవి ఇవ్వాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు.

# సంపాదకీయం

## అమెరికాలో భారత ఐటీ నిపుణులకు ఇదో శాపం




అమెరికాలో ఉద్యోగం చేస్తూ "అమెరికన్ డ్రీమ్" సాకారం చేసుకోవాలనుకుంటున్న వేలాది మంది భారతీయ ఐటీ నిపుణులు ప్రస్తుతం ఒక క్లిష్టమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. హెచ్1బీ వీసా గడువు ముగియడంతో సమయానికి వీసా పొడిగింపు (ఎక్స్‌టెన్షన్) కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ, ఆ దరఖాస్తుల ఆమోదం 240 రోజులకు మించి ఆలస్యం కావడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ జాప్యం వారి ఉద్యోగ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తోంది.యూఎస్‌సీఐఎస్ (USCIS) నియమాల ప్రకారం.. హెచ్1బీ వీసా పొడిగింపు కోసం దరఖాస్తు చేసుకున్న వ్యక్తి గరిష్ఠంగా 240 రోజులు తన ప్రస్తుత ఉద్యోగంలో కొనసాగవచ్చు. అయితే ఈ 240 రోజుల వ్యవధిలోపు దరఖాస్తుపై ఎటువంటి నిర్ణయం రాకపోతే, వీసా స్థితిపై స్పష్టత లేకపోవడం వల్ల కంపెనీలు వారిని ఉద్యోగం నుండి తొలగించాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. -పర్మ్ పెండింగ్.. ఐ-140 ఆందోళన ఆరు సంవత్సరాల హెచ్1బీ వీసా కాలం పూర్తి చేసుకున్నవారికి పరిస్థితి మరింత సంక్లిష్టంగా ఉంది. పర్మినెంట్ రెసిడెన్సీ (గ్రీన్ కార్డ్) కోసం పర్మ్ (PERM) దరఖాస్తు చేసుకొని ఏడాది దాటిన వారికి మాత్రమే మళ్లీ హెచ్1బీ ఎక్స్‌టెన్షన్ అవకాశం ఉంటుం ది. అయితే యూఎస్ సీఐఎస్ నిర్ణయాల్లో ఆలస్యం, అలాగే ఐ-140 దరఖాస్తు ఇంకా మంజూరు కాకపోవడంతో ఈ నిపుణులు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. దేశం వదిలి వెళ్లలేరు, తిరిగి ఉద్యోగంలో చేరలేరు.. ఈ మధ్యలో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. "హోం అరెస్ట్" లాంటి పరిస్థితి వీసా చెల్లుబాటు కాలం ముగిసి, ఐ-94 కూడా గడువు తీరిన తర్వాత హెచ్1బీ ఎక్స్‌టెన్షన్ దరఖాస్తు చేసుకుని 240 రోజులు దాటిపోయినట్లయితే వారు ఇకపై ఉద్యోగం చేయడం నిషిద్ధం. అయితే వారు అమెరికాలో ఉండటం మాత్రం చట్టబద్ధమే. దీనివల్ల వారు తమ ఇళ్లకే పరిమితం కావాల్సి వస్తోంది. ఇది సాధారణంగా అనిపించినా వాస్తవానికి ఇది మానసికంగా తీవ్ర స్థాయిలో ప్రభావితం చేసే అంశం. నిస్సహాయత, భవిష్యత్తుపై అస్పష్టత వారిని కుంగదీస్తున్నాయి. ప్రత్యామ్నా యం లేకపోవడం బాధాకరం ఈ పరిస్థితుల్లో చాలా మంది న్యాయవాదులు "ప్రీమియం ప్రాసెసింగ్" మాత్రమే తాత్కాలిక ఉపశమనం అని సూచిస్తున్నారు. కానీ దీని ప్రయోజనం ఐ-140 దరఖాస్తు 365 రోజులు దాటిన తర్వాతే లభిస్తుంది. అప్పటివరకు కొత్త నిర్ణయం లేదు, స్పష్టత లేదు, సంతృప్తి కూడా లేదు. ప్రయాణం చేయలేరు. ఇతర నైతిక లేదా న్యాయపరమైన మార్గా లను అనుసరించాలంటే ప్రమాదమే. -ఉద్యోగం కోల్పో వడం మాత్రమే కాదు.. మనోవేదన కూడా ఇది కేవలం జీతం కోల్పో వడం మాత్రమే కాదు. ఉద్యోగం లేకుండా కాలం గడపాల్సి రావడం, నిస్సహాయతతో రోజులు నెట్టడం ఎంతో బాధాకరం. ఈ నిపుణులు చట్టబద్ధంగా వీసా దరఖాస్తు చేశారు, అన్ని నిబంధనలు పాటించారు. అమెరికాలో జీవితం ఏర్పాటు చేసుకున్నారు, పన్నులు చెల్లించారు. అయినా అక్కడి విధానం వారి శ్రమను గుర్తించకుండా వారిని అగాధంలోకి నెట్టేస్తోంది. అమెరికన్ వీసా వ్యవస్థలో ఇలాంటి జాప్యాలు కొత్తవి కావు. కానీ లక్షల మంది భారతీయులకు ఇది తీవ్రమైన సమస్యగా మారుతోంది. ఈ పరిస్థితుల నుంచి బయటపడేందుకు సమగ్ర విధానంలో మార్పులు అవసరం. సమయం మీద నిర్ణయాలు తీసుకోవడం, స్పష్టత ఉండే విధంగా యూఎస్‌సీఐఎస్ పనిచేయాల్సిన అవసరం ఉంది. లేదంటే "అమెరికన్ డ్రీమ్" అంటూ వచ్చిన వారందరికీ ఇది "అన్‌సర్టెయిన్ నైట్‌మేర్"గానే మిగిలిపోతుంది.

## రాయడానికే సిగ్గనిపిస్తోంటే.. ?

మొదటిపేజీ తరువాయి

ఈ నిర్మాణం ఒక్కటే నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయి మిగిలిన నిర్మాణాలు సక్రమమా అని పరిశీలిస్తే వీరి అవినీతి బాగోతం బైట పడుతుంది. మరి పరిశీలించాల్సిన పై అధికారులు పక్కదారి పడుతున్నారనే చెప్పాలి.అవినీతి నిరోధక శాఖ ,విజిలెన్స్ అధికారులు అంటే వారు కూడా ఈ సమాజంలో ఒక భాగం కాబట్టి ఈ అవినీతి లో వారు కూడా కొంత భాగం పంచు కోకుండా ఎందుకు మౌనంగా ఉంటారన్న ఆరోపణలు లేక పోలేదు.

అలా కాకపోతే ఈ స్థాయిలో అవినీతి జరుగుతున్నా అటు వైపు కన్నెత్తి చూడలేని దౌర్భాగ్య స్థితిలో కార్పొరేషన్ ప్రజలు బ్రతుకుతున్నారంటే ఎవరిని నిందించాలా అర్థం కాని పరిస్థితి. ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో కళ్లెదుటే ఇంత అన్యాయం జరుగుతుందని పత్రికలు ఘోషిస్తున్న నేరుగా ఫిర్యాదులు ఇస్తున్న పట్టించు కున్న పాపాన పోలేదన్నది అక్షర సత్యం గా నిలుస్తోంది.

సమ సమాజ స్థాపనలో క్రియాశీలకంగా ఉండాల్సిన వ్యవస్థలు గాడి తప్పినప్పుడు ఆ లోపాలను ఎత్తి చూపి మార్గ నిర్దేశించాల్సిన నాలుగో స్తంభం ఆయిన పత్రికా వ్యవస్థ లోప భూయిష్టంగా ఉండడం రోజు రోజుకు పత్రికా విలువలను దిగజార్చే పనికిమాలిన వ్యక్తులు ఈ వ్యవస్థలోకి చొర బడడం కారణంగా ప్రభుత్వ అధికారులు కూడా పనికి మాలిన దర్మానికి ఒడిగట్టి నీతి న్యాయం ధర్మమన్నవి అంగడిలో సరుకులు గా మార్చి వారి సంచులు నింపుకొనే పనిలో నిమగ్నమయ్యారని చెప్పక తప్పడం లేదు.

ఇలాంటి పరిస్థితుల్లో పురపాలక కమిషనర్ అయిన ఈ అవినీతి అక్రమాలపై చర్యలు చేపట్టి భాద్యులపై చర్యల తీసుకుంటారా అంటే కింది స్థాయి నుంచి సిటీ ప్లానర్ వరకు పక్కాగా వారి ప్లాన్ లు వారికి ఉండడంతో కమిషనర్ దృష్టికి వెళ్లలేక పోతున్నాయనేది దీనిని బట్టి తెలుస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఈ అక్రమ నిర్మాణాలు ఆగేదెలా అన్న మీమాంసకు ఈ ప్రాంత ప్రజలు వచ్చారని టాక్.

## విశాఖకు మరికొన్ని ప్రతిష్టాత్మక సంస్థలు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. 20 లక్షల ఉద్యోగాల కల్పనపై మంత్రివర్గ ఉప సంఘం చైర్మన్‌గా ఉన్న నారా లోకేష్... మంత్రివర్గ సహచరులతో కలిసి పెట్టుబడుల కోసం చేస్తున్న ప్రయత్నాలు కార్యరూపం దాల్చుతున్నాయి. ఈ క్రమంలో ప్రతిష్టాత్మత సంస్థలను రాష్ట్రానికి రప్పించడంలో మరో అడుగు ముందుకు పడింది. రాష్ట్రానికి కొత్తగా మరో 4 కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ప్రతిష్టాత్మక సంస్థలైన సిఫి, సత్వా, బివిఎం, ఎఎన్ఎస్ఆర్ సంస్థలు రూ.20,216 కోట్ల పెట్టుబడులకు ముందుకు రాగా... ముఖ్యమంత్రి అధ్యక్షతన సచివాలయంలో బుధవారం జరిగిన 9వ ఎస్ఐపిబి సమావేశం ఆమోదం తెలిపింది. ఈ పెట్టుబడుల ద్వారా 50,600 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ సందర్భంగా 20 లక్షల ఉద్యోగాల కల్పన సబ్ కమిటీకి చైర్మన్‌గా ఉన్న నారా లోకేష్ ... సమావేశంలో ఆయా పెట్టుబడులు గురించి వివరించారు. ప్రతిష్టాత్మక సంస్థల రాకతో విశాఖ ఖ్యాతి మరింతగా పెరుగుతుందని ఆయన అన్నారు. ఈ పెట్టుబడులపై ఆయా సంస్థలతో జరిపిన చర్చలు, వాటి స్థితిగతులు, బలాబలాలు వెల్లడించారు. అనంతరం సిఎం మాట్లాడుతూ... భవిష్యత్ పెట్టుబడులకు, అవసరాలకు తగ్గట్లుగా విశాఖ మాస్టర్ ప్లాన్ ఉండాలని అన్నారు. విశాఖలో భూమి లభ్యత తక్కువగా ఉందని... ఇప్పటికే అర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ సహా అనేక సంస్థలకు భూములు ఇస్తున్నామని చెప్పారు. ఈక్రమంలో విశాఖకు వచ్చే సంస్థలకు అనువైన భూమిని చూపాల్సిన అవసరం ఉందన్నారు. మౌలిక వసతుల సమస్యలు రాకుండా ప్రణాళికలు అమలు చేయాలని సిఎం ఆదేశించారు. పూణె, బెంగుళూరు వంటి పట్టణాల్లో ట్రాఫిక్, మౌలిక సదుపాయాల సమస్యలను ఈ సందర్భంగా అధికారులు ప్రస్తావించగా... అటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. విమానాశ్రయం-రైలు కనెక్టవిటీ, హైవే రోడ్లు, మెట్రో వంటి వాటిపై ముందస్తు ప్రణాళికలతో అధికారులు పనిచేయాలన్నారు. పూణె, బెంగుళూరు వంటి చోట్ల నేడు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు మన దగ్గర తలెత్తకుండా చూడాలన్నారు. కంపెనీలను ఏర్పాటు చేయడంతో పాటు సామాన్య ప్రజలు ఆయా ప్రాంతాల్లో నివసించడానికి అవసరమైన ఎకో సిస్టం కూడా ఉండాలనే విషయాన్ని గుర్తుపెట్టుకుని ప్రణాళికలు అమలు చేయాలని సిఎం అన్నారు.

## కూటమి ప్రభుత్వంలో దేశంలోనే అతిపెద్ద లిక్కర్ స్కాం

మొదటిపేజీ తరువాయి

చంద్రబాబు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వైయస్ఆర్‌సీపీ శ్రేణులపై తప్పుడు కేసులతో జైళ్ళకు పంపాలనే లక్ష్యంతోనే పనిచేస్తున్నాడని ధ్వజమెత్తారు. ఇంకా ఆయనేమన్నారంటే...నేడు కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు చేస్తున్నది దేశంలోనే అతిపెద్ద లిక్కర్ స్కాం. ఢిల్లీలో ఆప్ ప్రభుత్వం అక్కడ ఉన్న ప్రభుత్వ మద్యం దుకాణాలను తీసేసి, ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చారు. ఏపీలో వైయస్ఆర్‌సీపీ హయంలో ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉన్న మద్యం దుకాణాలను తీసేసి, ప్రభుత్వమే వాటిని నిర్వహించింది. వైయస్ఆర్‌సీపీ అధికారంలో ఉన్నప్పుడు సీఎం వైయస్ జగన్ ఏ డిస్టిలరీలకు తన పాలనలో కొత్తగా అనుమతులు ఇవ్వలేదు. ఏ డిస్టిలరీకి ప్రత్యేకమైన ప్రేమను చూపడం, అధిక ఆర్డర్లు ఇవ్వడం వంటివి చేయలేదు. తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు ఇచ్చిన అనుమతులను పొందిన డిస్టిలరీలే వైయస్ఆర్‌సీపీ హయాంలోనూ మద్యంను సరఫరా చేశాయి. ఈ ఆర్డర్లు, విక్రయాలు చాలా పారదర్శకంగా జరిగాయి.

కానీ నేడు కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు ఏం చేస్తున్నారంటే, ప్రభుత్వ ఆధీనంలో ఉన్న లిక్కర్ దుకాణాలను తీసేసి, ప్రైవేటు వారికి అప్పగించారు. అలాగే మద్యం రేట్లు ఎమ్మార్పీని ఉల్లంఘించి అధిక రేట్లకు విక్రయిస్తున్నారు. నేడు మద్యం డోర్ డెలివరీ అవుతోంది. ప్రతి గ్రామం, వార్డుల్లో మద్యం బెల్ట్ షాప్‌లు నడుస్తున్నాయి. దీనికి తోడు కల్తీ మద్యంను కూడా విచ్చలవిడిగా తయారు చేసి విక్రయిస్తున్నారు. ఇంత చేసినా ఆదాయం మాత్రం పెరగడం లేదంటే అర్థం ఏమిటీ.? 2014-19 చంద్రబాబు పాలనలో ఆఖరి సంవత్సరంలో వచ్చిన ఏడాది మద్యం ఆదాయం కేవలం రూ.17వేల కోట్లు మాత్రమే. తరువాత అధికారంలోకి వచ్చిన వైయస్ఆర్‌సీపీ హయాంలో ఆఖరి ఏడాది వచ్చిన మద్యం ఆదాయం రూ.25 వేల కోట్లు. పైగా మద్యం విక్రయాలు కూడా గణనీయగా తగ్గాయి. ఇంతగా మద్యంను నియంత్రించేందుకు వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం పనిచేసింది. తాజాగా అధికారంలోకి వచ్చిన చంద్రబాబు మళ్ళీ మద్యంను అడ్డం పెట్టుకుని తన అవినీతి దాహంను తీర్చుకునే ప్రయత్నం ప్రారంభించాడు.

ఈ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి వైయస్ఆర్‌సీపీ శ్రేణులను, నాయకులను తప్పుడు కేసులతో వేధించాలనే ఉద్దేశంతో పనిచేస్తోంది. ఏపీలో తాలిబన్ పాలనను తలపిస్తోంది. ఒక ప్రజాప్రతినిధికి ఇవ్వాల్సిన గౌరవాన్ని సీఎంగా ఉన్న చంద్రబాబు విస్మరిస్తున్నారు. ఇలాంటి తప్పుడు కేసులకు వైయస్ఆర్‌సీపీ భయపడేది లేదు. ప్రజాప్రతినిధులకు చట్టప్రకారం ఇవ్వాల్సిన సదుపాయాలను కల్పించాల్సిన అవసరం లేదా.? ఒక తీవ్రవాదులను చూసినట్లుగా వారిని చూడటం దారుణం. ఈ ప్రభుత్వం తీసుకున్న చర్యలను ఖండిస్తున్నాం. కూటమి ప్రభుత్వం ఈ రోజు అనుసరిస్తున్న తప్పుడు విధానాలు రాబోయే రోజుల్లోని పాలకులకు అలవాటుగా మారే ప్రమాదం కూడా ఉంది. న్యాయపరంగా ఎంపీగా ఉన్న వ్యక్తికి జైలులో కల్పించాల్సిన కనీస సదుపాయాలను కూడా ఇవ్వకుండా వేధించాలనుకోవడం దారుణం. దీనిని బట్టే ఎంపీ మిథున్ రెడ్డిపై ఈ ప్రభుత్వానికి ఉన్న కక్ష ఏమిటో అర్థమవుతోంది. చట్టపరంగా ఇవ్వాల్సిన సదుపాయాలు కల్పించకపోతే న్యాయస్థానం దృష్టికి తీసుకువస్తామని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు.

## ఏడాదిలోగా 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు సాధిస్తాం

ఆంధ్రప్రదేశ్‌ని పెట్టుబడులకు గేట్ వేగా మార్చుతాం
నిర్మాణ రంగం, నాలెడ్జ్ ఎకానమీ ప్రాజెక్టులకు అమరావతిలో అవకాశం
ఏపీలో నో పావర్టీ మిషన్ అమలు చేస్తున్నాం
యూఏఈ నిర్వహించిన ఇన్వెస్టోపియా గ్లోబల్ ఏపీ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
సీఎం చంద్రబాబు, యూఏఈ ఆర్థిక మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ సమక్షంలో ఏపీఈడీబీ -యూఏఈ ఇన్వెస్టోపియా మధ్య ఎంఓయూ

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

అంతర్జాతీయ పెట్టుబడులకు ఏపీ గేట్ వేగా మారుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఏడాదిలో ఆంధ్రప్రదేశ్ 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షిస్తుందని అన్నారు. అందుకు అనువుగా రాష్ట్రంలో విధానాలకు రూపకల్పన చేశామని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులు ప్రాజెక్టులకు తాను సమన్వయకర్తగా ఉంటానన్నారు. సుదీర్ఘ తీర ప్రాంతంతో పాటు చమురు, గ్యాస్, ఫుడ్ ప్రాసెసింగ్, మైనింగ్, పర్యాటకం, ఆతిథ్యం ఇలా వేర్వేరు రంగాల్లో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్‌లో అపారమైన అవకాశాలు ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. బుధవారం విజయవాడలోని ప్రైవేట్ హోటల్‌లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు చెందిన ఇన్వెస్టోపియా గ్లోబల్ ఏపీ 2025 సదస్సుకు యూఏఈ ఆర్థిక, పర్యాటక మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రితో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. వ్యూహాత్మకంగా తూర్పు తీర ప్రాంతంలో ఉన్న ఏపీ ఉత్తర-దక్షిణ భారత్‌లకు వారధిగా ఉందని సీఎం అన్నారు. భారత్‌లో ఏపీని సందర్శించిన తర్వాతే ఇతర ప్రాంతాలకు వెళ్లి చూడాలని దావోస్‌లో యూఏఈ మంత్రి అబ్దుల్లా బిన్ తౌఖ్ అల్ మర్రిని ఆహ్వానించానని...ఈ మేరకు ఏపీలోని విజయవాడలో ఇన్వెస్టోపియా సదస్సు నిర్వహించినందుకు అబ్దుల్లాకు ధన్యవాదాలు చెబుతున్నానని సీఎం వ్యాఖ్యానించారు. యూఏఈ-భారత్ సంబంధాల్లో ఏపీది కీలకపాత్ర ప్రతికూలతలు, సవాళ్లూ ఉన్నా దుబాయ్‌ని పర్యాటక స్వర్గధామంగా అక్కడి పాలకులు మార్చారని ముఖ్యమంత్రి అన్నారు. దుబాయ్‌లో ఇంటర్నెట్ సిటీ ఏర్పాటు చేస్తే తాను హైదరాబాద్‌లో హైటెక్ సిటీ నిర్మించానని అన్నారు. 2021లో ప్రపంచం అంతా కరోనా ప్రభావంతో ఇబ్బందుల్లో ఉంటే యూఏఈ విభిన్నంగా ఆలోచించి ఇన్వెస్టోపియాను స్థాపించి ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులకు తలుపులు తెరిచిందని అన్నారు. 1.1 కోట్ల మంది జనాభా ఉన్న యూఏఈలో 38 శాతం మంది భారతీయులు ఉన్నారని వివరించారు. విశ్వసనీయమైన భాగస్వామ్య దేశంగా భారతీయులకు యూఏఈ విస్తృతమైన అవకాశాలు కల్పిస్తోందని, అలాగే భారతీయులు కూడా ఆ దేశానికి సేవలు అందిస్తున్నారని అన్నారు. 2024-25లో 100 బిలియన్ డాలర్ల వాణిజ్యం భారత్ - యూఏఈల మధ్య జరిగితే అందులో 1.5 బిలియన్ డాలర్ల వాణిజ్యం ఏపీ నుంచి జరిగిందని సీఎం తెలిపారు. భారత్ ఆర్థిక లక్ష్యాలు- ఏపీ ప్రత్యేకతలు:ప్రస్తుతం 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ ..2029 నాటికి మూడో స్థానానికి చేరుతుందని అన్నారు. ఈ ప్రయాణంలో ఆంధ్రప్రదేశ్ కూడా కీలకమైన భాగస్వామి అవుతుందని సీఎం స్పష్టం చేశారు. తూర్పు తీర గేట్ వేగా ఉన్న ఏపీ వ్యూహాత్మకమైన ప్రాంతంలో ఉందని, అపారమైన వనరులు ఉన్నాయని ముఖ్యమంత్రి వివరించారు. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఏపీని తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించామని సీఎం స్పష్టం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఐటీ నిపుణుల్లో ఎక్కువ మంది తెలుగు రాష్ట్రాలకు చెందిన వారేనని అన్నారు. ప్రస్తుతం ఏపీలో నో పావర్టీ మిషన్‌తో పనిచేస్తున్నామని దీని కోసం పీ4 విధానాన్ని అమలు చేస్తున్నట్టు వివరించారు. పీ3 ద్వారా పెట్టుబడులకు మౌలిక వసతులు కల్పించటం లక్ష్యంగా పనిచేస్తే..పీ4 ద్వారా పేదలకు చేయూతను ఇస్తున్నట్టు తెలిపారు. టెక్నాలజీ-ఆధారిత పాలన, పెట్టుబడులకు ప్రోత్సాహం:అమెరికాలోని సిలికాన్ వ్యాలీ తరహాలోనే దేశానికి క్వాంటం వ్యాలీని అమరావతిలో ఏర్పాటు చేస్తున్నామని సీఎం వివరించారు. 2026 జనవరి నాటికి ఏపీలో క్వాంటం వ్యాలీ ప్రారంభం అవుతుందని అన్నారు. యూఏఈ తరహాలోనే ఆంధ్రప్రదేశ్‌లోనూ పాలన అంతా ఆన్‌లైన్‌లో జరిగేలా చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రస్తుతం వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 550 పౌర సేవలు అందిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం టెక్నాలజీని పెద్ద ఎత్తున వినియోగిస్తున్న రాష్ట్రంగా ఏపీ ఉందని అన్నారు. ఆధార్‌తో పాటు ఇళ్లను కూడా జియో ట్యాగింగ్ చేసి ప్రభుత్వ సేవలు అందిస్తున్నట్టు వివరించారు. వివిధ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేలా ప్రణాళికలు రూపొందించినట్టు తెలిపారు. నీటి వనరులు, వ్యవసాయం, పండ్ల ఉత్పత్తి, డైరీ, ఆక్వా లాంటి రంగాల్లో ఏపీ అగ్రస్థానంలో ఉందన్నారు. డిజిటల్ టెక్నాలజీ వినియోగం, నైపుణ్యం ఉన్న మానవ వనరుల పరంగానూ ఏపీ బలంగా ఉన్నట్టు సీఎం వివరించారు. ప్రతిపాదనలతో వచ్చి పెట్టుబడులు పెట్టండిపెట్టుబడి పెట్టాలని భావించిన మరుక్షణం నుంచే అనుమతులు వచ్చే వరకూ రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని సీఎం హామీ ఇచ్చారు. అనుమతుల అంశాన్ని ముఖ్యమంత్రి కార్యాలయం నేరుగా పర్యవేక్షిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న ఈజ్ ఆఫ్ డూయింగ్- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లను వచ్చి పరీక్షించుకోవచ్చునని ముఖ్యమంత్రి అన్నారు. సమీప భవిష్యత్ అంతా గ్రీన్ ఎనర్జీ రంగానిదేనని.. 5 గిగావాట్ల ఉత్పత్తి దేశీయ లక్ష్యంలో ఏపీ కూడా ముఖ్య భాగస్వామిగా మారుతుందన్నారు. గ్రీన్ హైడ్రోజన్, అమ్మోనియా ఎగుమతులకు విశాఖ, కాకినాడ ప్రాంతాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయన్నారు. దేశంలోనే మొట్టమొదటి గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఏపీని తయారు చేస్తామని అన్నారు. దీనికి సంబంధించి ఒక ఏడాది యాక్షన్ ప్లాన్ కూడా సిద్ధం చేశామన్నారు. పర్యాటక, ఆతిథ్యం, ఎలక్ట్రానిక్స్, డ్రోన్స్, ఏరోస్పేస్, ఆయిల్ గ్యాస్ , పెట్రో కెమికల్స్ రంగాల్లోనూ ఏపీలో ఆకాశమే హద్దుగా అవకాశాలు ఉన్నట్టు సీఎం స్పష్టం చేశారు. అమరావతిలో నిర్మాణం, నాలెడ్జి ఎకానమీ రంగాల్లో పెట్టుబడులు పెట్టొచ్చన్నారు. త్వరలోనే విశాఖ నగరంలో గూగుల్ అతిపెద్ద డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయబోతోందని సీఎం వెల్లడించారు. త్వరలో అమరావతి నుంచి హజ్ యాత్రకు మక్కా వెళ్లే వారి కోసం ప్రత్యేక విమాన సర్వీసును ప్రారంభిస్తామని తెలిపారు. మరోవైపు లులూ లాంటి అంతర్జాతీయ షాపింగ్ మాల్ బ్రాండ్ విశాఖ, విజయవాడలో మాల్స్‌ను ఏర్పాటు చేస్తోందని త్వరలో అమరావతిలోనూ ఏర్పాటు చేయాలని సీఎం కోరారు. మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు, యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌఖ్ అల్ మర్రి సమక్షంలో ఏపీ ఎకనామిక్ డెవలప్మెంట్ బోర్డు, యూఏఈ ఇన్వెస్టోపియా సంస్థలు పెట్టుబడులకు సంబంధించిన అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఈ సదస్సులో ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, సీఎస్ కే విజయానంద్, సీఐఐ ప్రెసిడెంట్ ఆర్.ముకుందన్, లూలూ ఇంటర్నేషనల్ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ యూసుఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు. సదస్సు అనంతరం పెట్టుబడులకు సంబంధించి సీఎం చంద్రబాబు, యూఏఈ మంత్రి అబ్దుల్లా బిన్ తౌఖ్ అల్ మర్రి మధ్య ద్వైపాక్షి చర్చలు జరిగాయి

## 87వ వార్డులో వాటర్ డిపార్ట్మెంట్ సిబ్బందితో వార్డు పర్యటన..

### ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం జగన్

ప్రజాభూమి, విశాఖ ప్రతినిధి



జీవీఎంసీ 87 వ వార్డు లో రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం జగన్ మరియు వాటర్ డిపార్ట్మెంట్ డి ఈ బి శ్రీనివాసరావు తో వార్డు నిర్వాసిత కాలనీల నందు పలు ఏరియాలలో ఇంటింటికి మంచినీటి సమస్యల యొక్క పర్యటనలో భాగంగా నీటి సరఫరా నాణ్యత క్లోరినేషన్ పరీక్షలు మరియు నీటి సరఫరా ఏ విధంగా జరుగుచున్నదో పరిశీలించడం జరిగింది. పలుచోట్ల నీటిని వృధాగా కాలువలో వదిలేయడం జరుగుతుంది దీనిపై ప్రజలకు అవగాహన కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈ పీ .కేదార్నాథ్, విశ్వేశ్వరరావు, తిరుమల నగర్ అసోసియేషన్ సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాటర్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## గాజువాక సౌత్ సబ్ డివిజన్ ఏసీపిగా పి. శ్రీనివాసరావు బాధ్యతల స్వీకరణ

ప్రజాభూమి , విశాఖ ప్రతినిధి



గాజువాక సౌత్ సబ్ డివిజన్ కు కొత్తగా నియమితులైన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) పి. శ్రీనివాసరావు బుధవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు గాజువాక పోలీస్ శాఖ తరఫున హృదయపూర్వక స్వాగతం పలికారు.గాజువాక సర్కిల్ ఇన్స్పెక్టర్ పార్థసారథి, దువ్వాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేశ్వరరావు, స్టీల్ ప్లాంట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కేశవరావు పాల్గొని ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు. అనంతరం పోలీస్ సిబ్బంది కూడా ఏసీపీ శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఏసీపీ పి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, "శాంతిభద్రతలు పటిష్టంగా నిర్వహించడమే నా ప్రధాన బాధ్యత. ప్రజలకు మరింత సమర్థవంతమైన పోలీస్ సేవలు అందించేందుకు కృషి చేస్తాను" అని చెప్పారు.

## యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

## ఏయూ వీసీ కార్యాలయం వద్ద విద్యార్థుల ధర్నా

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



ఆంధ్రాయూనివర్సిటీ హాస్టల్స్ విద్యార్థులకు పరుగులతో భోజనం పెడుతున్నారని నిన్న రాత్రి నుంచి ఏయూ ప్రధాన ద్వారం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడం జరిగింది. ప్రతి రోజు తినే ఆహారంలో బొద్దింకలు, పురుగులు ఎక్కువ సంఖ్యలో ప్రత్యక్షమవుతున్నాయని యూనివర్సిటీ అధికారులకు ఎన్ని సార్లు మొర పెట్టుకున్న పట్టించుకోవడం లేదని విద్యార్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న రాత్రి నుంచి ఏయూ ప్రధాన ద్వారం వద్ద బైటాయించి నిరసన చేపట్టిన అధికారుల నుంచి స్పందన రాలేదని, తెల్లవారే వరకు అక్కడే బస చేసి ఉదయాన్నే వీసీ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున నిరసన చేపట్టడం జరిగింది. ధర్నా వధకు చేరుకున్న యూనివర్సిటీ అధికారులు వీసీ మరియు రిజిస్ట్రార్ యూనివర్సిటీ ఎఫ్.ఎఫ్.ఐ కార్యదర్శి డి. వెంకటరమణ విద్యార్థుల సమస్యలు వివరించారు.గత 6 నెలలుగా విద్యార్థులందరము అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని యూనివర్సిటీ హాస్టల్స్ లో భోజనం చాలా అధ్వానంగా ఉంటుందని, ప్రతి రోజు తినే అన్నంలో పురుగులు, బోధింకలు ప్రత్యక్షమవు తున్నాయని అవేదన వ్యక్తం చేశారు. దీనిపై గతంలో కూడా మూడు సార్లు ఆందోళన చేశామని యూనివర్సిటీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. మహారాణి పేట అమ్మాయిల హాస్టల్స్ లో ఎలుకలు విద్యార్థుల పుస్తకాలు, బట్టలు, మెటీరియల్స్ చిత్తు చిత్తుగా పాడుచేస్తున్నాయని, అమ్మాయిలకు హాస్టల్స్ కి చాలా ఇబ్బంది పడుతున్నారని వారికి వెళ్ళడానికి సరిపడా బస్సులు ఏర్పాటు చెయ్యాలని,హాస్టల్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల కానందున విద్యార్థులపై ఫీజుల భారం పడుతుందని హాస్టల్ విద్యార్థులకు మొత్తం ఫీజు చెల్లించాలని అధికారులు వత్తిడి చేస్తున్నారని దీని నుంచి విద్యార్థులకు గతంలో వలె మినహాయింపు ఇవ్వాలని కోరారు.తక్షణమే ఈ సమస్యలు పరిష్కారం చేయకపోతే కదిలేది లేదని పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. యూనివర్సిటీ వీసీ, రిజిస్ట్రార్ స్పందిస్తూ విద్యార్థులు వివరించిన సమస్యలు కమిటీ వేశామని, కొన్ని సమస్యలు తక్షణమే పరిష్కారం చేస్తామని మిగిలినవి 15 రోజుల గడువులో పూర్తి చేస్తామని, ప్రతి హాస్టల్స్ లో తనికీలు చేసి చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ యూనివర్సిటీ కమిటీ కార్యదర్శి డి. వెంకటరమణ, నాయకులు కుసుమంజలి, అజయ్, ఏ.ఐ.ఎస్.ఎఫ్ నాయకులు అభిషేక్, దిశ నాయకులు అవినాష్ మరియు విద్యార్థులు సంజయ్, సోమేష్, హర్ష, వికాస్, ప్రగతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## భాగవత సప్తాహం మోక్ష ప్రాప్తికి సోపానం.డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.

ప్రజాభూమి, పులివెందుల(సింహాద్రిపురం)



భాగవత సప్తాహం మోక్ష ప్రాప్తికి సోపానం అని రాజ్య సభ మాజీ సభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు.బుధవారం యాగంటి పుణ్య క్షేత్రంలో భాగవత సప్తాహం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాజ్య సభ మాజీ సభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఆధునిక మానవుడు అన్నీ ఉండి కూడా అశాంతితో అలమటిస్తున్నాడన్నారు.ఈ పరిస్థితిలో భాగవత సప్తాహం లాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మానవునికి ప్రశాంత తను కలిగిస్థాయన్నారు. శ్రీమన్నారాయణుని అవతార లీలా గాదా వైభవమే శ్రీమద్ భాగవతం అన్నారు.ప్రహ్లాదుడు,ధృవుడు,అంబరీషుడు తదితర భక్తుల గాథల ద్వారా ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రసాదించే మోక్షాశాస్త్రమే భాగవతం అని వివరించారు. అంతకుముందుగా తులసి రెడ్డిని దుశాల్వతో వారు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, కర్ణ రామ కంచిరెడ్డి, నరసింహులు, వెన్నపూస నారాయణరెడ్డి, యాగంటి బాలకృష్ణారెడ్డి, అమర్నాథ్ రెడ్డి, బాబు, శ్రీనివాసులు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## పనపాకం సమీపంలో వాహనాల తనిఖీ..!

### లారీలో అక్రమంగా తరలిస్తున్న 9 ఎర్రచందనం దుంగలు పట్టివేత ..

### ఇద్దరు స్మగ్లర్లు అరెస్టులారీ స్వాధీనం..

ప్రజాభూమి, చంద్రగిరి:




తిరుపతి – చిత్తూరు జాతీయ రహదారిలో పనపాకం వద్ద చేపట్టిన వాహన తనిఖీల్లో 9ఎర్రచందనం దుంగలు, లారీని స్వాధీనం చేసుకుని, ఇద్దరు స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ జి. బాలిరెడ్డి మార్గనిర్దేశకత్వంలో ఆర్ఎస్ఐ పీ. నరేష్ టీమ్ చిత్తూరు జాతీయ రహదారి పనపాకం సమీపంలోని సి. మల్లవరం క్రాస్ వద్ద వాహనాలు తనిఖీ చేపట్టారు. మంగళవారం రాత్రి ఒక లారీ అటుగా వచ్చి తనిఖీలు చేయడం చూసి అపి చేశారు. అందులో నుంచి ఇద్దరు వ్యక్తులు దిగి పారిపోయే ప్రయత్నం చేశారు. అయితే టాస్క్ ఫోర్స్ పోలీసులు వారిని వెంబడించి పట్టుకున్నారు. వీరిని కర్నాటక వాసులుగా గుర్తించారు. ఆ లారీలో 9ఎర్రచందనం దుంగలు లభించాయి. వారిని దుంగలతో సహా తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. ఎస్ ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఆపరేషన్ లో డీఎస్పీలు శ్రీనివాస్ రెడ్డి, షరీఫ్, ఏసీఎఫ్ జె. శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## ధర్మవరం యువకవి రామకృష్ణారెడ్డికి 'మల్లెతీగ'ఆత్మీయ పురస్కారం

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



విజయవాడలో నిర్వహించిన శతాధిక కవి సమ్మేళనంలో శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన యువకవి పి. రామకృష్ణారెడ్డికి మల్లెతీగ వారి ఆత్మీయ పురస్కారం లభించినట్లు . ఆయన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ,ఈ పురస్కారాన్ని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ చేతుల మీదుగా అందుకోవడం గర్వకారణంగా ఉందని ఆయన తెలిపారు. తాను రచించిన "నీ పేరే రాస్తాను స్వాతంత్ర్యమా!"అనే కవితా గానానికి గుర్తింపుగా ఈ పురస్కారం అందినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా మల్లెతీగ ఫౌండేషన్ , మల్లెతీగ మాస పత్రిక సంపాదకులు కలిమిశ్రీకు యువకవి రామకృష్ణారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గోకవరం ఎల్లమ్మ చెరువు పుంత రోడ్డు అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను సత్కరించిన రైతులు

ప్రజా భూమి జగ్గంపేట

స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో గోకవరం తెలుగు రైతు అధ్యక్షులు చింతల రామకృష్ణ ఆధ్వర్యంలో గోకవరం ఎల్లమ్మ చెరువు పుంత రోడ్డు అభివృద్ధికి నిధులు ఇచ్చి రోడ్డు యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేస్తున్న జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను ఎల్లమ్మ చెరువు చైర్మన్ చింతల సత్యనారాయణ, వైస్ చైర్మన్ మై పాల భగవాన్ రైతులతో కలిసి ఎమ్మెల్యే నెహ్రూను సాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లమ్మచెరువు కు వెళ్లే పుంత రోడ్డు అద్వాన పరిస్థితిలో ఉండటంతో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చొరవ తీసుకుని పుంత రోడ్డు నిర్మాణం చేస్తూ రైతులకు అన్ని విధాలా సహకరిస్తున్న రైతు బాంధవుడు, మెట్ట ప్రాంత భగీరధుడు జ్యోతుల నెహ్రూను కలిసి కృతజ్ఞతలు తెలియజేసేందుకు విచ్చేసామని ఈ పుంత రోడ్డును మరొక 500 మీటర్లు పెంచాలని, సచివాలయం 2 వద్ద ఉన్న ఖాళీ స్థలంలో రైతులకు కమ్యూనిటీ భవనం నిర్మించాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని రైతులు అన్నారు.

ఈ కార్యక్రమంలో ఇనకోటి నాగేశ్వరరావు, ఇన కోటి సత్యనారాయణ, ఎనకోటి దివాణం, రెడ్డి వీర్రాజు, తదితర రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కృష్ణార్జున ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



కూనవరం మండలం టేకులబోరు గ్రామంలో గత సోమవారం రోజున దార్ల శ్రీనివాసరావు అనే వ్యక్తి అనారోగ్యంతో మరణించడం జరిగింది. మృతుడిది బీద కుటుంబం 'అవటం చేత అతని భార్య దార్ల చెల్లమ్మ ఆర్థికంగా చాలా ఇబ్బంది పడుతుందన్న విషయాన్ని కొందరు గ్రామస్తులు "కృష్ణార్జున ఫౌండేషన్' అధ్యక్షుడు 'కాకునూరు కృష్ణార్జునరావు'కి తెలియజేయగా బుధవారం ఆమెను పరామర్శించి ధైర్యం చెప్పి, తన వంతుగా 2500 రూపాయలు ఆర్థిక సహాయంను చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మెకానిక్ వెంకన్న మోతుకూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కాకునూరు కృష్ణార్జున రావు కృష్ణార్జున ఫౌండేషన్ "అను సంస్థ స్థాపించి తన సొంత ఖర్చులతో ఎంతో మందికి గత 13 సంవత్సరాల నుండి దానధర్మాలు చేస్తున్నారు. అనాధుల "అంత్య త్యక్రియ'లకి అగ్ని బాధితులకు, గోదారి బాధితులకు ఇలా ఎంతోమందికి ఆర్థిక సాయం చేసుకుంటూ వస్తున్నార'ని అభినందించారు. ఈ కార్యక్రమంలో నోముల శ్రీనివాసరావు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హర హర వీరమల్లు ప్రపంచవ్యాప్తంగా అఖండ విజయం సాధించాలనీ జనసేవా సంఘం తరపున అనేక ఆలయాలలో ప్రత్యేక పూజలు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గ శాసనసభ్యులు మరియు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ తాజా చిత్రం హర హర వీరమల్లు ప్రపంచవ్యాప్తంగా అఖండ విజయం సాధించాలన్న ఆకాంక్షతో కొణిదెల వెంకటరావు శ్రీమతి అంజనా దేవి ఆధ్వర్యంలో ఏర్పాటైన జనసేవా సంఘం తరపున పిఠాపురంలో అనేక ఆలయాలలో విశిష్ట పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కరణం సూరిబాబు మాట్లాడుతూ కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రజల హక్కుల కోసం చేస్తున్న నిరుపమానమైన పోరాటానికి,ప్రజాస్వామ్య పరిరక్షణకు ఆయన చూపుతున్న తపనకు ప్రతీకగా ఈ చిత్రం నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అని హర హర వీరమల్లు అఖండ విజయాన్ని అందుకోవాలని మేమందరం ఆకాంక్షిస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేవా సంఘం అధ్యక్షుడు కరణం సూరిబాబు,ఉపాధ్యక్షుడు బొజ్జా రామ్ ప్రసాద్ సంఘం సభ్యులు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## కొణిదెల వెంకట్రావు, అంజనాదేవి జనసేవ సంఘం ఆధ్వర్యంలో యువతలో క్రీడలపట్ల ఆసక్తి పెంచే లక్ష్యంతో క్రికెట్ టోర్నమెంట్

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా వారి తల్లిదండ్రులు కొణిదెల వెంకట్రావు మరియు శ్రీమతి అంజనాదేవి పేరులో ఏర్పాటు చేసిన కొణిదెల వెంకట్రావు శ్రీమతి అంజనాదేవి జనసేవ సంఘం ఆధ్వర్యంలో పిఠాపురం నియోజకవర్గ యువతలో క్రీడలపట్ల ఆసక్తి పెంచే లక్ష్యంతో క్రికెట్ టోర్నమెంట్‌ను పిఠాపురం ఆర్ఆర్బిహెచ్ఆర్(ఎగ్జిబిషన్) గ్రౌండ్ లో ప్రారంభం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రేరణగా నిలిచిన సంఘం అధ్యక్షులు కరణం సూరిబాబు మరియు ఉపాధ్యక్షులు బొజ్జ రామ్ ప్రసాద్ తమ సమాజసేవా ధృక్పథాన్ని మరోసారి చాటుతూ, వారి పర్యవేక్షణలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందులో పాల్గొనే యువతకు క్రికెట్ కిట్లు,బ్యాట్లు అందించబడుతాయి.విజేతలుగా నిలిచిన మొదటి మరియు రెండో స్థానాలకు నగదు బహుమతులు, మెమొంటోలు అందజేస్తామని అన్నారు.ఈ కార్యక్రమం ప్రధాన అతిథులుగా పిఠాపురం నియోజకవర్గ జనసేన నాయకులు,జన సైనికులు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## వంకలో కూలిన గోడను పరిశీలించిన కమిషనర్

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని ఎర్రగుడి పల్లిలో గరండా ల వంక లో కూలిన గోడ ను మున్సిపల్ కమిషనర్ రాముడు, కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి లు బుధవారం కలిసి వంక ప్రాంతాన్నిపరిశీలించారు. ఈ సందర్భంగారాబోయే వానాకాలం లో వర్షాలు కురిస్తే రోడ్డు పూర్తిగా కోతకు గురికావడం జరుగుతుందని,రాకపోకలకు అంతరాయం కలుగుతుంది, కావున గోడ నిర్మాణానికి కావలసిన అనుమతులు తీసుకొని గోడ నిర్మించవలసిందిగా కమిషనర్ రాముడు ను ఎర్రగుడి పల్లె ప్రజలుకోరారు. ఈ కార్యక్రమం లో శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

## హరిహర వీరమల్లు ఘన విజయం సాధించాలని ప్రత్యేక పూజలు

### రామవరం గ్రామం లో ముత్యాలమ్మ తల్లి గుడిలో తుమ్మలపల్లి రమేష్ పూజలు

ప్రజా భూమి జగ్గంపేట



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు మరియు జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు నటించిన హరిహర వీరమల్లు సినిమా ఈనెల 24న రిలీజ్ అవుతున్న సందర్భంగా ఈ సినిమా ఘన విజయం సాధించాలని జగ్గంపేట మండలం రామవరం గ్రామంలో వెలసిన శ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారి చిత్రం హరి హర వీరమల్లు సినిమా ఘనవిజయం సాధించాలి అని మా జనసేన నాయకులు జనసైనికులు నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని దేవాలయాలలో పూజలు నిర్వహిస్తున్నాము అని తెలియచేసారు, ఇలాంటి హిస్టరికల్ మూవీ భారీ విజయవంతం చేయడం మన బాధ్యత అని అన్నారు.

## కాకతీయ విద్యానికేతన్ పాఠశాలలో మాక్ ఎలక్షన్స్

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి




ధర్మవరం పట్టణంలోని కాకతీయ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు పాఠశాల విద్యార్థిని విద్యార్థుల కొరకై విద్యార్థులకు ప్రజాస్వామ్య విధానం పట్ల అవగాహన కల్పించే ఉద్దేశంతో మాక్ ఎలక్షన్స్ (ప్రత్యక్ష ఎన్నికలు) నిర్వహించారు. విద్యార్థులు స్కూల్ పీపుల్ లీడర్,అసిస్టెంట్ స్కూల్ పీపుల్ లీడర్ పదవుల కోసం పోటీపడ్డారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నిర్మలాదేవి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య విధానాల పట్ల విద్యార్థుల ప్రాథమిక అడుగుల కోసం విద్యార్థులకు చిన్ననాటి నుండే ప్రజాస్వామ్య విలువలపై అవగాహన కలిగించడం కోసం ఈ మాక్ ఎన్నికలు పాఠశాలలో నిర్వహించామని తెలిపారు.



పాఠశాల డైరెక్టర్లు శెట్టిపి సూర్య ప్రకాష్ రెడ్డి, శెట్టిపి పద్మ మాట్లాడుతూ,ఈ తరహా కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన నిర్ణయాలు తీసుకునే శక్తి పెంపొందుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## చింతలపూడి-తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న హెూమ్ మినిస్టర్.

**కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారన్న హెూం మంత్రి అనిత జిల్లా ప్రజా పరిషత్తు చైర్మన్ పద్మశ్రీ అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు.**

ప్రజాభూమి, చింతలపూడి



ఏలూరు జిల్లా చింతలపూడి మండలంలోని ఆంథోనీ నగర్లో బుధవారం నిర్వహించిన 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ తో కలిసి గ్రామంలో పర్యటించారు. ముందుగా ఎమ్మెల్యే కూటమి నాయకులతో కలిసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం హెూంమంత్రి మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగుతోంది. చింతలపూడిలో ఆదరణ చూస్తే.. కూటమి పాలనలో ప్రజలు ఎంత సంతోషంగా ఉన్నారో తెలుస్తుందని. ఏడాదిలో రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు రావడమే కాక. నాలుగేళ్లలో భారీస్థాయిలో పెట్టుబడులు రానున్నయన్నారు. అంతేకాకుండా మన అందరి ప్రభుత్వం మరో రెండు దశాబ్దాలపాటు అధికారంలో ఉంటుందని. అప్పుడే ఏపీ దేశంలో ఉత్తమ రాష్ట్రం అవుతుందని తెలిపారు. స్థానిక చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రం అభివృద్ధి దిశలో ముందుకు వెళ్తోందన్నారు. గ్రామంలో పర్యటిస్తుంటే ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు కూడా ప్రసంగించారుఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాలుగు మండలాల కూటమి పార్టీల మండల అధ్యక్షులు,, నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొని దిగ్విజయం చేశారు.

## వర్షా కాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి - డాక్టర్ సిహెచ్ సుమ

ప్రజాభూమి, కామవరపుకోట



వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ సిహెచ్ సుమ అన్నారు. ఏలూరు జిల్లా కామవరపుకోట మండలంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న 104 సేవలను గ్రామంలోని ప్రజలందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు . ప్రతి నెల నిర్వహించే ఈ 104 క్యాంపు గ్రామంలో ఉన్న గర్భిణీ స్త్రీలు బిపి షుగర్ పేషెంట్లు నార్మల్ జరాలు అనేక దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు, ప్రతి నెల విరివిగా వచ్చి షుగర్ బీపీ లకు మందులు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే 104 సేవలు ఎంతోమంది పేద ప్రజలు కూడా నేరుదయకంగా ఉంది. పెద్దపెద్ద ఆసుపత్రికి వెళ్ళలేని వాళ్లు కూడా ఈ యొక్క మెడికల్ క్యాంపు నందు వారి యొక్క అనారోగ్య సమస్యలు తెలిసి తెలియజేసి డాక్టర్ ఇచ్చే మందులు తీసుకోవడం జరుగుతుంది. గ్రామంలోని షుగర్ బీపీ పేషెంట్లు 104 మా గ్రామాలకు వచ్చి మా యొక్క సంబంధిత వ్యాధులకు మందులు ఇవ్వడం మాకు మంచిదేనని మాలో చాలామంది నడవలేని వారు వృద్ధులు షుగర్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుందని పెద్దపెద్ద ఆసుపత్రికి వెళ్లి స్థోమత లేకుండా ఉన్న మాకు మంచి మందులు ఎక్కడ దొరుకుతున్నాయని పేషెంట్లు అంటున్నారు. ఈ కార్యక్రమంలో 104 సిబ్బందితోపాటు డాక్టర్ సిహెచ్ సుమ టి అరుణ ఏ ఎన్ ఎం లు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## రస బాస మధ్యన టిడిపి గ్రామ సంఘాల ఎన్నికలు

- ఏడు సంఘాల అధ్యక్షులఎన్నికలు ఏకగ్రీవం
- టిడిపి మండల పరిశీలకులు రావూరి కృష్ణ వెల్లడి





ప్రజా భూమి, జీలుగుమిల్లి

రస భాషా మధ్యన టిడిపి గ్రామ సంఘాల ఎన్నికలు నిర్వహించారు. ఎవరికి వారే జోరుని వర్షం సైతం లెక్కచేయకుండా గ్రామాల నుండి జీలుగుమిల్లి చేరుకున్నారు. ఎవరికి వారు పట్టు సాధించుకున్నారు. మొన్నటి ఎన్నికలలో కూడా ఎవరు కారు పట్టు బిగించారు. నేటి వరకు గ్రూపులు యధావిధిగా కొనసాగాయి. సీనియర్లు పట్టించుకోవట్లేదని, అందరికీ తగు ప్రాధాన్యత ఇవ్వటం లేదని ఎవరు వారు భీష్మించి కూర్చున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల పరిశీలకులకు తలనొప్పిగా మారింది. ఈ కమిటీలకు జిల్లా స్థాయి పిలుపు వచ్చే అవకాశం ఉంది. జిల్లాస్థాయిలో ఏకగ్రీవం చేయడానికి అవకాశం లేకపోలేదు. పార్టీలో ఎన్నికలు కూడా పంచాయతీ ఎన్నికలకు మించి ఉంది. మండలం టిడిపి గ్రామ కమిటీ ఎన్నికలలో ఏడు గ్రామ కమిటీలు ఏకగ్రీవం కాగా ఐదు గ్రామ కమిటీలు అనివార్య కారణాల వలన వాయిదా పడ్డాయని ఎన్నికల పరిశీలకులు రావూరి కృష్ణ పేర్కొన్నారు. స్థానిక ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద టిడిపి గ్రామ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పరిశీలకులు రావూరి కృష్ణ, అయినపర్తి వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు గ్రామ కమిటీ ఎన్నికలు నిర్వహణ చేపట్టామని నిర్వహించిన ఎన్నికలలో 12 గ్రామపంచాయతీలకు ఏడు గ్రామపంచాయతీల ఏకగ్రీవం కాగా ఐదు గ్రామపంచాయతీలలో కార్యకర్తల బేదా భిప్రాయాలతో ఎన్నికలు వాయిదా పడినట్లు తెలిపారు. త్వరలో కార్యకర్తల సమన్వయంతో వాటిని పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం జరిగిన ఎన్నికల తీరును రాష్ట్ర అధిష్టానానికి తెలియజేయునన్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు సంకుపల్లి సాయి, తెలుగు రైతు జిల్లా ఉపాధ్యక్షులు ఉండవల్లి సోమ సుందరం, మాజీ జెడ్పిటిసి బాసిన రాజబాబు, ఎంపీటీసీ నాలి శ్రీనివాస్, టిడిపి బీసీ సెల్ మండల అధ్యక్షులు తోట బాలు, ఆకిరెడ్డి ప్రసాద్, పూసం ఉదయ్ కుమార్, వనమా రాంబాబు, చిర్రి వెంకటేశ్వరరావు, బుడిపిటి చిరంజీవి, పీతల నాగేశ్వరరావు, గారపాటి శ్రీను, వనమా వెంకటేశ్వరరావు, జాస్తి సత్యనారాయణ, నూపా వెంకటేశ్వరరావు, చాప రవి, గుడెల్లి లక్ష్మీనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ గూడపాటి అరుణ్ కుమార్, తమ్మిన సాంబ, మెడియం వెంకటకృష్ణ, సోయం శేఖర్, మరీదు పండు, ఈడుపుగంటి అచ్యుతరావు, ఉండవల్లి కిరణ్ బాబు, గంధం వెంకటేశ్వరరావు, నందికోల వీర్రాజు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## పోలవరం పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమం

**హెూంమంత్రి వంగలపూడి అనిత తో కలిసి పాల్గొన్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు .**

ప్రజా భూమి, జీలుగుమిల్లి



ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి మండలాల్లో రూ. 7.50 కోట్ల వ్యయంతో నిర్మించిన ఆధునిక పోలీస్ స్టేషన్ భవనాల ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెూంమంత్రి వంగలపూడి అనిత గారితో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు , మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయంగా స్వాగతించారు. ఈ సందర్భంగా హెూంమంత్రి మాట్లాడుతూ,"ముఖ్యమంత్రి చంద్రబాబు , ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ పోలవరం, అమరావతిని అభివృద్ధికి రెండు కళ్లుగా భావిస్తున్నారు. అభివృద్ధి వేగంగా సాగాలంటే శాంతి భద్రతల పరిరక్షణ అత్యంత ముఖ్యమైనది. పోలీసింగ్ వ్యవస్థ బలోపేతానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ఈ భవనాల నిర్మాణ లక్ష్యం," అని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ,"పోలవరం ప్రాంతాన్ని రాష్ట్రంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. దీనిలో భాగంగానే పోలీస్ స్టేషన్ల వంటి కీలక మౌలిక వసతుల్ని మరింత బలోపేతం చేస్తున్నాం," అని పేర్కొన్నారు.

## మృతుని కుటుంబానికి రూ.50 వేలు ఆర్థిక సాయం అందించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు



ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచే ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మృతుని కుటుంబానికి ఆర్థిక తోడ్పాటు అందించి మరోసారి తన మానవత్వం చాటుకున్నారు. నూజివీడు నియోజకవర్గం ఆగిరిపల్లి మండలం నెక్కలం గొల్లగూడెం గ్రామానికి చెందిన పటాపంచల గంగరాజు (35) ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడ్డాడు. మృతునికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఇంటికి మగదిక్కును కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ఆ కుటుంబం దీనస్థితిని స్థానిక నేతలు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. తక్షణం స్పందించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మృతుని కుటుంబానికి తనవంతుగా రూ. 50 వేలు ఆర్థిక సాయం ప్రకటించారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాల సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలో బిజీగా ఉన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బుధవారం ఏలూరు క్యాంపు కార్యాలయంలో తన ప్రతినిధుల ద్వారా రూ. 50 వేలు ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపదలో ఉన్న తమకు ఆర్థిక తోడ్పాటు అందించడమే కాకుండా, తమ తరపున న్యాయస్థానంలో వాదించడానికి అడ్వకేట్ ను నియమించిన ఎంపీ మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకుడు యనమందల సత్యనారాయణ (నాని), ఎంపీ మహేష్ కుమార్ పీఎస్ కుమార్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## పి-4 గ్రామ సభలు అర్థవంతంగా నిర్వహించాలి..నిర్వహించిన గ్రామసభ వివరాలు వెంటనే అప్ లోడ్ చేయాలి.

**బంగారు కుటుంబాల అవసరతను గుర్తించే సర్వే పకడ్బందీగా ఉండాలి.**

**అధికారులతో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..**

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు



పేదరిక నిర్మూలనే ధ్యేయంగా ప్రభుత్వం చేపట్టిన పి-4 కార్యక్రమం గ్రామ సభలు అర్ధవంతంగా నిర్వహించి, నిర్వహించిన గ్రామసభల వివరాలను తక్షణమే అప్ లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం పి-4 కార్యక్రమం గ్రామసభల నిర్వహణ, బంగారు కుటుంబాలు,మార్గదర్శకుల ఎంపిక తదతర అంశాలపై టెలీకాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్రంలో సున్నా పేదరికమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని గౌ. ముఖ్యమంత్రి రూపొందించారన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో బుధవారం నిర్వహించిన గ్రామ సభల వివరాలను తక్షణమే అప్ లోడ్ చేయాలని మిగిలిన గ్రామసభలను రేపటికల్లా పూర్తిచేయాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యానికి తావులేదని కలెక్టర్ వెట్రిసెల్వి స్పష్టం చేశారు. బంగారుకుటుంబాలను గుర్తించడంలో భాగంగా కొత్తగా గుర్తించిన వారిని, అనర్హుల జాబితాలను గ్రామ సభలో వివరించాలన్నారు. అదే విదంగా బంగారు కుటుంబాల జాబితాను మరోమారు పరిశీలించి అవసరమైన వివరాలను పొందుపరచాలన్నారు. అనంతరం ఆయా కుటుంబాల అవసరాలను తెలుసుకుని అందుకు అనుగుణంగా మార్గదర్శకులను ఎంపిక చేసుకోవాలన్నారు. బంగారు కుటుంబాలుగా గుర్తించిన వారిని దత్తతతీసుకునేందుకు ఆయా గ్రామ, మండల పరిధిలో పారిశ్రామిక వేత్తలు, ఎన్ఆర్ఐలు, వితరణలు తదితరులతో సమావేశం నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేవారి జాబితాలను వెంటనే సర్ధం చేసుకోవాలన్నారు. సమావేశంలో జెడ్పి సిఇఓ ఎం. శ్రీహరి, యంపిడివోలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తిదాయకమైన సేవలే సమ సమాజ నిర్మాణానికి సూచికలు: ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



స్ఫూర్తిదాయకమైన సేవలే సమసమాజ నిర్మాణానికి సూచికలని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. విద్యారంగాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వానికి తోడుగా దాతలు కూడా చేయూతనందించాల్సిన ఆవశ్యకత ప్రస్తుత తరుణంలో ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బడేటి చంటి సారథ్యంలో అవసరార్థులకు అందిస్తోన్న సేవాకార్యక్రమాలు వివిధ రూపాల్లో కొనసాగుతూనే ఉన్నాయి. ఇదేక్రమంలో నగరంలోని వివిధ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తోన్న విద్యార్థులకు దాతల సహకారంతో అనేక సేవలు అందుతున్నాయి. దీనిలో భాగంగా బుధవారం ఏలూరు ఆర్ఆర్ పేటలోని శ్రీ శర్వాణి స్కూల్లో నందమూరి ఫ్యాన్స్ ఆధ్వర్యంలో సమకూర్చిన పుస్తకాలు, పెన్నులను ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాకార్యక్రమాలు నిర్వహించేందుకు ముందుకు వచ్చిన నందమూరి ఫ్యాన్స్ అసోసియేషన్ నాయకులను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఇదేసమయంలో కూటమి ప్రభుత్వ పాలనలో విద్యాశాఖామంత్రి నారా లోకేష్ సారథ్యంలో విద్యాశాఖలో తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులను వివరించిన ఆయన,,, ఆ పథకాలన్నింటినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకునీ, విద్యలో ఉత్తమంగా రాణించాలని సూచించారు. కార్యక్రమంలో ఏలూరు ఎఎంసి ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, నందమూరి ఫ్యాన్స్ అసోసియేషన్ నాయకులు బిబిజి తిలక్, కర్ణ శ్రీనివాస్, శ్రీ శర్వాణి పాఠశాల డైరెక్టర్ కె. మదన్ మోహన్ రాజు, ప్రిన్సిపల్ సత్యశారద చల్ల సత్యనారాయణ (పెదబాబు ), సంకబాత్తుల నాగరాజు, 40 వ డివిజన్ ఇంచార్జి బోర ప్రసాద్, బొంతు చిన్న, ఆకుల రంగారావు, రెడ్డి కుమార్, భీమవరపు పాపారావు, తంగేటి మనోహర్, లక్ష్మణ, ఆనంద్, రవి, శ్రీనివాసరావు, మురళి పాల్గొన్నరు.

## పేద విద్యార్థికి కలెక్టర్ సాయం..

**అడిగిన వెంటనే గురుకులంలో సీటు కేటాయింపుపై తాతా మనవళ్లలో ఆనందం.**

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



ఆయన వయసు 72 ఏళ్ళు.. తన కూతురికి ఇద్దరు పిల్లలు.. సుమారు 15 ఏళ్ల క్రితం ఆమె నుంచి భర్త విడిపోయారు. అప్పటి నుంచి ఆ పిల్లలను ఆయనే పోషిస్తున్నారు. చదివిస్తున్నారు. ఈ క్రమంలో తన రెండో మనవడు తాడిగడప మహేష్ కు డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో 6వ తరగతి సీటు కోసం ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వద్దకు వచ్చారు. తమకేమీ ఇతర అవసరాలు వద్దని, కేవలం తన మనవడి చదువు కోసం సాయం చేయాలని కోరారు. విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాలు కోసం పూర్తి స్థాయిలో దృష్టి సారించిన కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆ పిల్లలకు అండగా నిలిచారు. చదువు కోసం ఏ ఒక్క పిల్లాడు తల్లడిల్లిపోకూడదని ఆమె పలుసార్లు అధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చారు. కాగా తన మనవడికి సాయం చేయాలని వచ్చిన వృద్ధుడి అర్జీని పరిశీలించి.. తక్షణమే డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో సీటు ఇప్పించారు. ప్రస్తుత రోజుల్లో కనీస అవసరాల కోసం అందరి చుట్టూ తిరుగుతున్నా.. ఫలితం ఉండటం లేదని.. ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పిల్లల భవిష్యత్తు కోసం ఎలాంటి సాయం అయినా చేస్తారని తెలుసుకుని వచ్చానని తన నమ్మకాన్నినిలబెట్టారని లింగపాలెం మండలం తిమ్మక్కపాలేనికి చెందిన 72 ఏళ్ల వృద్ధుడు బుల్లా నాగేశ్వరరావు తెలిపారు. అడిగిన వెంటనే తమ మనవడి చదువు కోసం కలెక్టర్ కె. వెట్రిసెల్వి సాయం చేశారని ఆయన కొనియాడారు.

## కాసులకు కక్కుర్తి ,అధికారులు నిర్లక్ష్యం-ఇష్టానుసారంగా నిర్మాణాలు

**పెద్ద ప్రమాదం నుండి బయటపడ్డ ప్రజానీకం**

**అనుమతులు ఉన్నాయా లేదో దేవుడి కేరికా**

ప్రజాభూమి, కామవరపుకోట






ఎక్కడికక్కడకు నిర్మాణాలు ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్న కన్నెత్తి చూడని అధికారులు. ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్న అలుకు పలుకు లేని అధికారులు ఉండడంతో ప్రజల ప్రాణాలతో చలగాటమాడే పరిస్థితి నెలకొంది. నిర్మాణానికి కనీస అనుమతులు ఉన్నాయో లేదో దేవుడికేరిగా ఉంది కారం కోటలోని పరిస్థితి వివరాల్లోకెళ్తే ..ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం లోని ఎస్ ఆర్ బంకు ఎదురుగా గోరుముచ్చు గోపాల్ యాదవ్ మల్టీ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కొరకు చాలా లోతుగా తవ్వుచున్నారు. ఈ నేపథ్యంలో రోడ్డు పక్కన ఆర్ అండ్ బి సైట్లు లో కరెంట్ డిపార్ట్మెంట్ వారు 33 కెవి కరెంట్ సప్లై కోసం ఐరన్ టవర్ వేసి ఉంది. ఈ మల్టీ కాంప్లెక్స్ నిర్మాణ స్థలం యజమాని ఈ టవర్ చివరి వరకు రావడం వర్షం వల్ల ఈరోజు ఉదయం సుమారు 6 గంటలకు ఈ టవర్ ఒరిగిపోయి తీగలసపోర్ట్ తో ఆగింది. దీనివల్ల ప్రజలకు పెను ప్రమాదం తప్పింది. గత నెల రోజుల నుండి ఈ మల్టీ కాంప్లెక్స్ నిర్మాణం కొరకు జెసిపి లతో తవిచున్న ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారు కనీసం అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం వల్ల ఈరోజు 33 కెవి టవర్ కూలిపోవడం ప్రధాన కారణం. ఈ విషయంపై ఎలక్ట్రికల్ డి ఈ ని వివరణ అడగగా రెవిన్యూ డిపార్ట్మెంట్ మరియు పోలీస్ డిపార్ట్మెంట్ తెలియజేసి ఈ సంఘటనపై చర్య తీసుకుంటామని తెలిపారు. ఎవరికి వారు మామూలు మత్తులో ములుగుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. దీనిపైన ఏ చర్యలు తీసుకుంటారని ప్రజలు ఎదురు చూస్తున్నారు.

## గంగాధర తిలక్ ఆజాద్ ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లాలి

### ప్రధానాచార్యులు సుబ్రహ్మణ్యం

ప్రజా భూమి, జీలుగుమిల్లి



స్వాతంత్రం కోసం పోరాడిన యోధులలో గంగాధర్ ఆజాద్ ముందుంటారని వాల్మీకి విజ్ఞాన కేంద్ర ప్రధాన ఆచార్యులు సుబ్రహ్మణ్యం అన్నారు. గణేష ఉత్సవాలద్వారా దేశ ప్రజలలో స్వాతంత్రోద్యమ స్ఫూర్తినింపిన,.. లోకమాన్య బాలగంగాధర్ తిలక్,"వందేమాతరం" నినాదంతో.. బ్రిటిష్ వాళ్ళని గడగడలాడించి, విప్లవ పోరాటం ద్వారా.. దేశం కోసం బలిదానమైన.. చంద్రశేఖర్ ఆజాద్ ల జీవితాలు.. నేటి యువత ,విద్యార్థులు.. ఆదర్శంగా తీసుకోవాలని.. వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల.. పరిపాలన అధికారి.. తనికెళ్ల సత్య రవికుమార్ పిలుపునిచ్చారు. నేడు వంక వారి కూడా వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల నందు... లోకమాన్య బాలగంగాధర్ తిలక్.. 169వ, విప్లవ వీరుడు.. చంద్రశేఖర్ ఆజాద్ ల 120 వ.. జయంతి కార్యక్రమాలు జరిగినాయి.. చంద్రశేఖర్ ఆజాద్ చిత్రపటానికి.. పాఠశాల ప్రధానాచార్యులు ఎం వి ఎస్ సుబ్రహ్మణ్యం పుష్పమాలను వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో.. చిరంజీవులు., విద్యార్థులు. తెలిమేటి వెంకటేశ్వర రెడ్డి, తుట్టి గుంట తన్మయిలు... చంద్రశేఖర్ ఆజాద్ .. చిత్రాలను... బ్లాక్ బోర్డుపై చాక్పీస్ తో వేసి.. అలరించారు.. ఈ కార్యక్రమంలో.. ప్రధాన ఆచార్యులు ఎంవీఎస్ సుబ్రహ్మణ్యం, వేదుల జనార్ధన్, వి కామేశ్వరి, వెల్ల మనోహర్ రెడ్డి, పేరం మహేష్, అమల, భారతీదేవి.. మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీపాద శ్రీ వల్లభ మహా సంస్థానం హుండీ లెక్కింపు: ఆదాయం రూ.17.82.866.00



ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో ప్రసిద్ధిగాంచినశ్రీపాద శ్రీవల్లభ శ్రీ దత్తాత్రేయ మహసంస్థానంలో బుధవారం పిఠాపురం నందు హుండీ ద్వారా వచ్చిన సొమ్ము లెక్కింపు చేయగా వచ్చిన ఆదాయం 17,82,866.00 రూ.లు .హుండీ లెక్కింపునకు డి ఈ ఓ కే నాగేశ్వర రావు ఆలయ ఈవో సౌజన్య ప్రభాకర్ వి ఫణీంద్ర కుమార్ తనిఖీదారుడు దేవాదాయ ధర్మాదాయ శాఖ కాకినాడ పాల్గొన్నారు.

## ఎస్. పైడిపాల లో సూపరి పాలన లో తొలి అడుగు ఇంటింటి కి తిరిగి ప్రచారం లో పాల్గొన్న ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ



ప్రజా భూమి రౌతులపూడి

రౌతుల పూడి మండలం ఎస్ పైడిపాల లో సుపరిపాలన లో తొలి అడుగు పేరిట స్తానిక టిడిపి శ్రేణులు ఏడాది ఎన్ డి ఏ కూటమి పాలనలో జరిగిన అభివృద్ధి పై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సత్యప్రభ ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. కార్యక్రమంలో భాగంగా టీడీపీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే సత్య ప్రభ ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రస్తుతం రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గ వ్యాప్తంగా చేస్తున్న అభివృద్ధిని కూడా ప్రజలకు వివరిస్తూ , ప్రజల నుంచి స్థానిక సమస్యలను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొందరు వారి సమస్యలు ఎమ్మెల్యే సత్యప్రభ దృష్టికి తీసుకు రాగా,వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. ప్రభుత్వ పనితీరు బాగుందని, ప్రజాస్వామ్య పాలన రాష్ట్రంలో కొనసాగుతుందని గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి, టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముద్రగడ ఆరోగ్యం మెరుగుపడాలని ఆంజనేయ స్వామికి పూజలు



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం సి రాయవరం గ్రామం లో హైదరాబాద్ లో చికత్స పొందుతున్న మాజీ మంత్రి వైసిపి పిఎసి సభ్యులు ముద్రగడ పద్మనాభం ఆరోగ్యం మెరుగుపడి సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా తిరిగి రావాలని వైసీపీ నాయకులు ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.నియోజకవర్గానికి కొన్ని దశాబ్దాల కాలం నుండి ముద్రగడ పద్మనాభం చేసిన సేవలను కొనియాడారు.నియోజకవర్గానికి ముద్రగడ పద్మనాభం సేవలు అందించేలా సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని భగవంతుణ్ణి ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో గుమ్మలూరి నాగ వెంకటరమణ, పలివెల రాంబాబు,తొట్టిపూడి కృష్ణ,బొట్టా అప్పారావు,దేవర రాజు తదితరులు పాల్గొన్నారు.

## చోరీ సొత్తును రికవరీ చేసిన పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్న రౌతులపూడి ఎస్ ఐ జి వెంకటేశ్వరరావు




ప్రజా భూమి రౌతులపూడి

రౌతులపూడిలో ఈనెల 12,13 తేదీల్లో పేంటీ మరియ్యమ్మ ఇంట్లో 30 గ్రాముల బంగారంరూ 30 వేల నగదు చోరీ జరిగిందని రౌతులపూడి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సై జి వెంకటేశ్వరరావు కేసు నమోదు చేశారు. దీనిపై జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాలతో, ఎస్ డి పి ఓ శ్రీహరి రాజు, సీఐ బి సూర్య అప్పారావు ఆధ్వర్యంలో ఎస్సై, సిబ్బందితో కలిసి నేర స్థలాన్ని పరిశీలించారు. అక్కడ లభించిన ఆధారాలు, సాంకేతిక ఆధారాలతో రౌతులపూడి కి చెందిన ఇద్దరు చట్టంతో ఘర్షణ పడిన బాలురను మంగళవారం మధ్యాహ్నం గ్రామ శివారు మరిడమ్మ తల్లి గుడి వద్ద అదుపులోకి తీసుకున్నామని ఎస్సై జి వెంకటేశ్వరావు తెలిపారు.వారి నుండి చోరీ గురికాబడిన సొత్తును సీజ్ చేసామన్నారు. చట్టంతో ఘర్షణ పడిన ఇద్దరు బాలురను జిల్లా పిఓ ముందు హాజరు పరచడం జరుగుతుందన్నారు. ఈ దర్యాప్తులో హెడ్ కానిస్టేబుల్ డి.వి.రమణ, కానిస్టేబుల్స్ నూకరాజు, బోస్, ఉదయ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## రౌతులపూడి కనక దుర్గమ్మ ఆలయం లో ముద్రగడ ఆరోగ్యం మెరుగుపడాలని పూజలు



ప్రజాభూమి రౌతులపూడి

రౌతులపూడి కనకదుర్గమ్మ ఆలయం లో వైసీపీ నాయకులు ఆధ్వర్యంలో మాజీ మంత్రి పిఏసి సభ్యులు ముద్రగడ పద్మనాభం ఆరోగ్యం మెరుగు పడాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారం ఆశీస్సులు తో ముద్రగడ పద్మనాభం కి సంపూర్ణ ఆరోగ్యం తో తిరిగి రావాలని అమ్మవారికి పూజలు నిర్వహించారు.

## రాచపల్లి శివాలయంలో ముద్రగడ పద్మనాభం ఆరోగ్యం కోసం పూజలు



ప్రజాభూమి ప్రతినిధి ప్రత్తిపాడు

రాచపల్లి అరుణాచలేశ్వర స్వామి ఆలయంలో మాజీ మంత్రి వైసిపి పిఏసి సభ్యులు ముద్రగడ పద్మనాభం ఆరోగ్యం మెరుగుపడాలని వైసీపీ నాయకులు దాడిశెట్టి నూకపతి ఏర్పాటు చేసిన హెూమం కార్యక్రమంలో ముద్రగడ పద్మనాభం సతీమణి ముద్రగడ పద్మావతి పాల్గొని దేవాలయంలో ఈశ్వరుడు కు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకుని హెూమం కార్యక్రమంలో పాల్గొన్నారు. తన భర్త ముద్రగడ పద్మనాభం ఆయా ఆరోగ్యాలతో భగవంతుడు ఆశీస్సులతో మీ అందరి అభిమానాలతో ఆరోగ్యంగా తిరిగి వస్తారని తెలిపారు.

## గ్రీన్ టాక్స్ రద్దు చేసిన ప్రభుత్వానికి లారీ యూనియన్ కృతజ్ఞతలు

### లారీ యూనియన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకి ఘన సన్మానం



ప్రజా భూమి జగ్గంపేట

స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట ఏరియా లారీ ఓనర్స్ కల్చరల్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు మారిశెట్టి రాధా, యూనియన్ ప్రెసిడెంట్ దవులూరి ఈశ్వరరావు ఆధ్వర్యంలో ప్రభుత్వం గ్రీన్ టాక్స్ రద్దు చేసిన సందర్భంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను ఘనంగా సత్కరించి కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మారిశెట్టి రాధా, దవులూరి ఈశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో టాక్స్ 12,000, గ్రీన్ టాక్స్ 24,000 వెరసి సంవత్సరానికి 36000 రూపాయలు టాక్స్ లు లారీ ఓనర్స్ కట్టలేక అనేక ఇబ్బందులకి గురి కావడమే కాకుండా లారీలను అమ్ముకున్న పరిస్థితులు ఉన్నాయని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ పాదయాత్ర చేస్తున్న సందర్భంలో విజయవాడలో రాష్ట్ర లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వై వి ఈశ్వరరావు లోకేష్ పాదయాత్రలో ఆయన కలిసి ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రీన్ టాక్స్ తగ్గించాలని కోరడం ఆయన వెంటనే స్పందించి ప్రభుత్వం వచ్చిన సంవత్సరంలోపే టాక్స్ రద్దు చేస్తామని తెలియజేయడం జరిగిందని అదేవిధంగా అనకాపల్లిలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ను కలిసి గ్రీన్ టాక్స్ రద్దు చేయాలని కోరడంతో ఆయన కూడా స్పందించి కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే గ్రీన్ టాక్స్ రద్దు చేసినందుకు హామీ ఇవ్వడం మాట తప్పకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు తో కూటమి ప్రభుత్వంలో అధికారం వచ్చిన తర్వాత గ్రీన్ టాక్స్ రద్దు చేసిన సందర్భంగా కుటమి ప్రభుత్వంలో భాగస్వామి అయిన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను కలిసి కృతజ్ఞతలు తెలియజేశామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ అడప భరత్, మారిశెట్టి భద్రం, పాంద్రంగి రాంబాబు, మారిశెట్టి గణేశ్వరరావు, తిరుమలరాజు మురళి రాజు, సుబ్బరాజు, సుంకర శ్రీనివాస రావు, బుజ్జి, సత్తిబాబు, పులి వెంకటరాజు, మణి రమణ, ప్రతాప్, శివ, హనుమాన్, దుర్గ, రాజేష్, జగ్గంపేట ఏరియా లారీ ఓనర్స్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఈవ్ టీజింగ్ కి విద్యార్థులు దూరంగా ఉండాలి

**- ప్రత్తిపాడు హైస్కూల్లో విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించిన ఎస్ ఐ ఎస్. లక్ష్మి కాంతం**





ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలంలోని ప్రత్తిపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం ఈవ్ టీజింగ్,సైబర్ నేరాలు,గంజాయి వంటి మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలు మరియు క్రమశిక్షణపై 8,9,10 తరగతుల విద్యార్థులకు అవగాహన కల్పించారు.గుర్తుతెలియని వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఆమె సూచించారు.విద్యార్థులు శారీరక మానసిక,ఆరోగ్య పరంగా ఉండడమే కాకుండా,క్రమశిక్షణ అలవర్చుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. చెడు స్నేహాలు,ప్రేమ అంటూ విద్యార్థులు తమ భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని సూచించారు.విద్యార్థులు సెల్ ఫోన్ల వాడకంపై ప్రత్యేక ఆకర్షణకు గురవుతున్నారని,వాటికి దూరంగా ఉంటూ తమ భవిష్యత్తు తీర్చిదిద్దుకోవడానికి ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం తెలిపారు.ముఖ్యంగా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అనవసర లింకులు షేర్ చేయకూడదని,తెలియని వ్యక్తుల ఫోన్ కాల్స్,ఏపీకే ఫైల్స్,బెట్టింగ్ యాప్స్ లాంటి వాటితో మోసపోకూడదని విద్యార్థులకు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది గోవిందు,ఏసుబాబు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఒమ్మంగిలో ఏవో జోకా అమృత ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలో ఏవో జోకా అమృత ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన పెద్దాపురం రైతు శిక్షణా కేంద్రం ఏడీఏ డి మాలకొండయ్య మాట్లాడుతూ నేలలో సేంద్రియ కర్బనం ఎలా పెంచుకోవాలో రైతులకు వివరంగా తెలిపారు. అదేవిధంగా నత్రజని సంబంధిత ఎరువులు అనగా యూరియా వాడకాన్ని తగ్గించడం ద్వారా భూసారాన్ని పరీక్షించుకోవచ్చని మరియు పిఎండిఎస్ అనే వ్యవసాయ విధానం ద్వారా రైతులకు తగిన ఆదాయం లభిస్తుందని మరియు పచ్చిరొట్ట ఎరువుల సాగును ప్రోత్సహించవలసిందిగా రైతులకు సూచించారు.అదేవిధంగా ప్రత్తిపాడు మండల వ్యవసాయ అధికారిణి జోకా అమృత మాట్లాడుతూ పొలం పిలుస్తోంది యొక్క ఆవశ్యకతను,ముఖ్య ఉద్దేశాలను రైతులకు తెలియచేసారు.రైతులు తమ సాగు చేస్తున్న పంట వివరాలను తెలిపి పంట నమోదు చేసుకోవాల్సిందిగా చెప్పడం జరిగింది.అలాగే వరి పంట వేసిన రైతులు క్రాప్ ఇన్సూరెన్స్ నిమిత్తం ఎకరానికి 770 రూపాయలు ప్రీమియం చెల్లించినచో నవంబర్,డిసెంబర్ మాసాలలో వచ్చే సైక్లోన్,ప్రకృతి వైపరీత్యాలనుంచి ఇన్సూరెన్స్ క్లెయిమ్ పొందవచ్చునని తెలిపారు.ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించడానికి ఆగస్టు15వ తారీకు చివరి తేదీగా చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా వరి గట్లపై కంది సాగును ప్రోత్సహించుటకు కంది విత్తనాలను పంపిణీ చేశారు.మరియు మినుముల మినీ కిట్లను రైతులకు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో ఒమ్మంగి విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు కటకం సాయిగణేష్ ,యు మల్లిక ఒమ్మంగి సొసైటీ చైర్మన్ సత్యంశెట్టి సీతారామ్,గ్రామ నాయకులు సుంకర సోమరాజు,కొప్పన నాని,రామిశెట్టి మునసిబు,సొసైటీ సిబ్బంది పకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## పెండింగ్లో ఉన్న ఉపాధిహామీ బిల్లులు చెల్లించాలి



ప్రజాభూమి, వి.ఆర్.పురం.

చిన్నమట్టపల్లి గ్రామ పంచాయతీలోనీ తుష్టివారి గూడెం, పత్తిపాక, గుం.దుగుడెం, చిం.తరేగుపల్లి, కన్నాయిగూడెం, సున్నంవారిగూడెం, చిన్నమట్టపల్లి, వేం.కంపాలెం. గ్రామలు అలాగే వీఆర్ పురం. మండలంలో అన్ని గ్రామాలు జాతీయ ఉపాధి హామీ పథకం మే నెల నుండి 8, 9 వారాల నుండి ఉపాధి హామీ డబ్బులు కార్మికులకులకు పడలేదనీ, వెంటనే పెండింగ్ లో ఉన్న బిల్లులు చెల్లించాలని, చినమట్టపల్లి సర్పంచ్ పిట్ట రామారావు, పీసా ఉపాధ్యక్షులు కోటం జయరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఉపాధిహామీ కూలీలతో ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో వారు మాట్లాడుతూ ఉపాధి కూలీలు ఎండాకాలం కూడా ఉపాధి హామీ పని చేసి ఉన్నారనీ, ఇంత వరకు వారి ఎకౌంటు లో డబ్బులు పడలేదనీ, కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి చిన్న సన్నకారు రైతులు వ్యవసాయ కూలీలకు పని చేసిన కార్మికులకు నిధులు విడుదల చేసి ప్రభుత్వం డబ్బులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పిట్ట రామారావు, పీసా ఉపాధ్యక్షులు కోటం జయరాజ్, సోడి రామారావు, పాయం సత్యనారాయణ, పిట్ట టింకు, కరుణాకర్, మడివి దుర్గారావు, పిట్ట శంకర్, వీరయ్య, ముత్యాల, గణేష్, కోట్ల బాలకృష్ణ, ముత్యాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రేఖపల్లి పీహెచ్సీ ని సందర్శించిన జనసేన బృందం



ప్రజాభూమి,వి.ఆర్.పురం.

మండల కేంద్రంలోని రేఖపల్లిలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రినీ జనసేన మండల అధ్యక్షులు మూలకాల సాయికృష్ణ మరియూ జనసేన బృందం బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా జన సైనికులు వైద్యశాలలోని డాక్టర్ అనిల్ కుమార్ మరియు వైద్య సిబ్బందితో మాట్లాడుతూ సీజనల్ లో వచ్చే వ్యాధులు ప్రజలకు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, వాటికి సంబంధిత మందులు లేనియెడల ముందుగానే సిద్ధం చేసుకోని ఉండాలని సూచించారు. మండలంలోని ప్రతి గ్రామాలలో ప్రజలు దోమ కాటుకు గురి కాకుండా దోమల మందు పిచకారి చేయించాలని, దోమతెరలు కూడా అందించాలని, దానివలన రోగుల సంఖ్య తగ్గుతుందని, అంబులెన్స్ సౌకర్యం అందుబాటులో ఉండే విధంగా చూడాలని వారన్నారు. రానున్న వరదల సమయంలో ముందుగానే అన్ని రకాల వ్యాధులకు సంబందించిన మందులు అందుబాటులో ఉంచాలని, వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు అంజనరావు, ప్రమీల రాణి, వేణు, పవన్, లక్ష్మణ్, శేషు, నాగేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎఫ్టియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నూతన కమిటీ ఎన్నిక




ప్రజాభూమి, పిఠాపురం.

అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య 34 వ వార్షికోత్సవం సందర్భంగా పిఠాపురం పట్టణంలోని సూర్యరాయ గ్రంథాలయ ప్రాంగ ణంలో జరిగిన మహాసభలో అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నూతన కమిటీని మహాసభ ఉంటుంది. అధ్యక్షులుగా మడికి సత్యం, ప్రధాన కార్యదర్శిగా కుంచే అంజిబాబు, ఉపాధ్యక్షులుగా డి నారాయణమూర్తి, సహాయ కార్యదర్శిగా కే జోజి, కోశాధికారిగా డాన్ శ్రీను, కార్యవర్గ సభ్యులుగా గుడాల చార్లెస్, బొచ్చుయేసు, తిరుమల శెట్టి వెంకటరమణ, చింతపల్లి రత్నం, కొల్లి రాంబాబు, రాయుడు గోవిందు లను రాష్ట్ర అధ్యక్షు లు కరీం బాషా ఆధ్వర్యంలో మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కుంచే అంజిబాబు మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా కార్మికుల బ్రతుకులు మారలేదని, కార్మిక హక్కులను కాలరాస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక విధులకు విధానాలు తీసుకొస్తూ కార్మికులపై భారం మోపుతున్నారని, భవిష్యత్తులో నయా బానిసలుగా మారే అవకాశాలు ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మోడీ అడుగులో అడుగు వేస్తూ 138 ఏళ్ళ క్రితం పోరాటాల ద్వారా సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్న 10 గంటలకు పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని ఖండించారు. కార్మికులు తమ హక్కులను కాపాడుకోవడం కోసం ఐక్యంగా పోరాడాలని కార్మికులకు పిలుపునిచ్చారు. మహాసభ తమ మీద పెట్టిన బాధ్యతలను శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. నూతన కమిటీని ఎన్నుకున్న మహాసభకు హాజరైన కార్మిక ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్మికులు కోసం, దేశ సంపద కాపాడుకోవడం కోసం, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, కార్మికులు సంఘటతమై పోరాడాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. నూతన కమిటీకి పలువురు అభినందనలు తెలియజేశారు.

## సమాచార హక్కు చట్టం పై అవగాహన కల్పించిన ఏవో కాత్యాయని.

ప్రజాభూమి, పుట్లూరు



సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం ఏవో కాత్యాయని ఆధ్వర్యంలో పి.చింతలపల్లి మరియు మడ్డిపల్లి రైతు సేవ కేంద్రంలో రైతులకు సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూసమాచార హక్కు చట్టం పౌరులకు ప్రభుత్వ సమాచారాన్ని పొందే హక్కును కల్పిస్తుంది దీని ద్వారా ప్రభుత్వ పాలనలో పారదర్శకతను కోరవచ్చును. ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు ఇతర ప్రజా సంబంధిత సంస్థల నుండి సమాచారాన్ని పొందవచ్చునని. ప్రజలకు ప్రభుత్వ కార్యకలాపాలలో భాగస్వామ్యం కల్పించడం అవినీతి అరికట్టడం ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశము. ఈ చట్టం ప్రాముఖ్యత దానిని ఎలా ఉపయోగించాలి ఏ ఏ సందర్భాలలో సమాచారాన్ని పొందవచ్చును ఎలాంటి సమాచారం పొందడానికి అర్హులు సమాచారం పొందడానికి ఎలా దరఖాస్తు చేసుకోవాలి అనే అంశాలపై రైతులకు వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ వసుధాకర్ రెడ్డి , ఎం పి ఈ ఓ సూర్యనారాయణ మరియు నాగలింగేశ్వర్, రైతులు తదితరులు పాల్గొనడం జరిగినది.

## అంకితభావంతో విధులు నిర్వహించాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఉద్యోగులు అంకితభావంతో విధులు నిర్వహించి ప్రజల మన్ననలను పొందాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరస్వతి, ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి శివకుమార్ పేర్కొన్నారు. బుధవారం ఇటీవల తూమకుంట పంచాయతీలో బదిలీపై వెళ్లిన ఉద్యోగులను సన్మానించడంతోపాటు నూతనంగా విచ్చేసిన ఉద్యోగులకు స్వాగతం పలికారు. పంచాయతీ కార్యదర్శి కెంచరాయప్ప, సర్పంచ్ రత్నమ్మ చిన్నవీరప్ప ఆధ్వర్యంలో సచివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బదిలీ అయిన ఇంజనీరింగ్ అసిస్టెంట్ రవితేజ, ఏఎన్ఎం దేశమ్మ, రైతు సేవా కేంద్రం అసిస్టెంట్ చంద్ర శేఖర్, గ్రామ సర్వే సర్వేయర్ ప్రవీణ్, సంక్షేమ సహాయకులు ఎర్రిస్వామిలను సన్మానించారు. అదేవిధంగా బదిలీపై ఈ పంచాయతీకి వచ్చిన ఉద్యోగులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, ఉద్యోగులు ప్రజా సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు స్పందించాలన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించినప్పుడే ప్రజల నుండి గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పంచాయతీరాజ్ ఇంజనీర్ హనుమే నాయక్, ఉప సర్పంచ్ జయరామప్ప, వార్డు సభ్యులు చెన్నమ్మ, గంగ రత్నమ్మ, పవన్ కుమార్, సాకమ్మ, సాగునీటి చెరువు సంఘం అధ్యక్షులు హుసేన్, నాయకులు మదర్ పీరా, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు. కాగా హిందూపురం మండలం తుమకుంటలో పి4 బంగారు కుటుంబం ఎన్నిక గ్రామ సభ సందర్భంగా పంచాయతీ హరిత రాయబారులను సత్కరించారు.

## ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

### -బోయపేటలో పర్యటనలో మున్సిపల్ చైర్మన్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ప్రజల నుండి వచ్చిన సమస్యలపై నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య సూచించారు. బుధవారం వార్డు పర్యటనలో భాగంగా బోయపేటలో వివిధ విభాగాల మున్సిపల్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బోయపేటలో అన్ని వీధులలో కలియతిరిగి రహదారులు, మురికి కాలువలు, పారిశుద్ధ్యం, వీధి దీపాల సమస్యలను పరిశీలించడం జరిగిందన్నారు. త్వరలోనే నూతనంగా వార్డు పరిధిలో రహదారులు ఏర్పాటు చేయడంతో పాటు మురికి కాలువలు, వీధిదీపాలను ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా నీటి సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. అయితే చాలా చోట్ల కాలువల పైన అక్రమ కట్టడాల ఉండడం వల్ల కాలువలోని నీరు అక్కడిక్కడే నిలిచిపోయి కాలువ నీరు రోడ్లపైకి రావడం వలన ప్రజలం దరూ అనారోగ్యానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమ కట్టడాలను తొలగిస్తే కాలువలోని సిల్ట్ ను తొలగిస్తామని తెలియ జేశారు. అనంతరం పరిగి బస్టాండ్ వద్ద జరుగుతున్న రోడ్డు పనులను పరిశీలించి అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, కౌన్సిలర్ సతీష్ కుమార్, పరుశురాం, టి.ఎల్.ఎఫ్. అధ్యక్షురాలు విజయ ఎలక్ష్మి, టీడీపీ నాయకులు ఆంజనేయులు, గోపి, హనుమంతు, వెంకప్ప, మంజునాథ్, మురళీ, నారాయణ, సుమో సీనా, డి.ఈ.ఈ. వాణి, ఏ.ఈ. శంకర్, సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.

## హరిహర వీరమల్లు చిత్రం విజయవంతం పై బైక్ ర్యాలీ

### జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



హరిహర వీరమల్లు పవన్ కళ్యాణ్ చిత్రం విజయవంతం కావాలని బైక్ ర్యాలీని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.వేలాదిగా తరలివచ్చి బైక్ ర్యాలీలో పాల్గొన్న పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొని జై జనసేన అన్న నినాదాలు మార్మోగాయి.హరిహర వీరమల్లు చిత్రం ఈనెల 24 వ తేదీన ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానున్న సందర్భంగా అత్యంత విజయవంతం కావాలని తెలిపారు. అంతేకాకుండా పట్టణంలోని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి జనసేన పార్టీ కార్యాలయం నందు అన్నపూర్ణేశ్వరి టెంపుల్ దగ్గర నుండి గాంధీ నగర్ మీదుగా కదిరి గేట్, తేరు బజార్, అక్కడి నుండి రేగాటిపల్లి రోడ్ సాయిబాబా టెంపుల్ వరకు తిరిగి రంగా థియేటర్ దాకా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం మీడియా ముఖంగా మాట్లాడుతూ, హరిహర వీరమల్లు సినిమా సక్సెస్ ను ధర్మవరంలో ఒకరోజు ముందే అభిమానులతో కలిసి జరుపుకున్నామని ఈ సినిమా ఘన విజయం సాధించటం తధ్యమని ఆనందాన్ని వ్యక్తం చేశారు.పవన్ కళ్యాణ్ సినిమాలలో మొట్టమొదటిసారిగా హరిహర వీరమల్లు సినిమా పాన్ ఇండియా మొత్తం రిలీజ్ కానున్నదన్నారు. ఈ సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద కొత్త రికార్డులను సృష్టిస్తుందని స్పష్టం చేశారు.ఈ బైక్ ర్యాలీలో పవన్ కళ్యాణ్ అభిమానులు జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు,వీర మహిళలు తదితరులు వేలాది సంఖ్యలో పాల్గొన్నారు.



## పురపాలక పాఠశాలల్లో ఉపాధ్యాయులను నియమించండి

### -డిఈఓకు విన్నవించిన ఎంటీఎఫ్ నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పురపాలక యాజమాన్య పరిధిలో ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలలకు వెంటనే ఉపాధ్యాయులను నియమించాలని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఉపాధ్యాయ ఫెడరేషన్ సంఘం నాయకులు బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారికి విన్నవించారు. ఈ సందర్భంగా ఎం.టి.ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిద్దగిరి శ్రీనివాసులు మాట్లాడుతూ, హిందూపురం మున్సిపల్ పరిధిలో ఇటీవల నాలుగు ప్రాథమికోన్నత పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా అప్ గ్రేడ్ చేయడం జరిగిందన్నారు. అలాగే మొత్తం 16 మోడల్ ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటయినట్టు తెలిపారు. ఇటీవల జరిగిన బదిలీలు, పదోన్నతుల్లో చాలామంది ఉపాధ్యాయులకు పదోన్నతులు లభించడంతో ఇతర ప్రాంతాలకు బదిలీ కావడం వల్ల ప్రాథమిక పాఠశాలల్లో ఎక్కువ ఖాళీలు ఏర్పడ్డాయని చెప్పారు. ఉర్దూ మీడియం పాఠశాలల్లో పలు పాఠశాలలకు కనీసం ఒక్క ఉపాధ్యాయుడు కూడా లేక పోవడం వల్ల పాఠశాలల్లో ప్రవేశాలు తగ్గిపోవడమే కాకుండా ఉన్న విద్యార్థులు కూడా ప్రైవేటు పాఠశాలలకు తరలి పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు .కొత్తగా ఏర్పడ్డ పాఠశాలల్లో భాషా పండితుల కొరత అధికంగా ఉందని, మిగిలిన ఉన్నత పాఠశాలలైన ఎంజీఎం పాఠశాలలో తెలుగు, వ్యాయామోపాధ్యాయులు,నేతాజీ ఉన్నత పాఠశాలలో తెలుగు, హిందీ, అజీజియా పాఠశాలలో బయాలజీ, భౌతిక శాస్త్రం, ఓరియంటల్ పాఠశాలలో సంస్కృతం, హిందీ ఉపాధ్యాయుల అవసరం ఉందన్నారు. మోడల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు తగ్గట్టు ఉపాధ్యాయులు లేకపోవడం వల్ల విద్యార్థుల ప్రవేశాలపైన ,బోధనపైన తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయని తెలిపారు.పురపాలక పాఠశాలల్లో డీఎస్సీ నియామకాలు జరిగే వరకు తాత్కాలిక ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలని ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రసాద్ బాబుకు శ్రీనివాస్ తో పాటు రామ్మోహన్, సురేంద్ర విన్నవించారు. కాగా గత నెలలో మున్సిపల్ ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలను సజావుగా నిర్వహించినందుకు కృతజ్ఞతగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.టి.ఎఫ్ ప్రతినిధులు సన్మానించారు.

## చదువుకు వైకల్యం అడ్డు కాదు..-ఆరుగురు దివ్యాంగులకు ఐటిఐలో ప్రవేశం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



చదువుకు అంగవైకల్యం ఏమాత్రం అడ్డు కాదని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన ఆరుగురు దివ్యాంగ విద్యార్థులకు ఐటిఐలో ప్రవేశం కల్పించారు. ఈ సందర్భంగా ప్రవేశం పొందిన ఆరుగురు దివ్యాంగ విద్యార్థులను సన్మానించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ, హిందూపురం మండలంలోని భవిత కేంద్రంలో వికలాంగత్వం ఉన్న ఆరుగురు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి చదువుకు వైకల్యం అడ్డు కాదని నిరూపించారన్నారు. ఆ ఆరుగురు విద్యార్థులను ఐటిఐ మేనేజ్ మెంట్ తో చర్చించి జాబ్ గ్యారంటీ కూడా తీసుకొని ఐటిఐ లో ప్రవేశం చేయించడం గొప్ప విషయమన్నారు. ప్రవేశం పొందిన దివ్యాంగుల్లో విద్యార్థులు మంజుశ్రీ, దివ్యశ్రీ, సుహాన, అజాం, సాయి శ్రావణ్, గాయత్రి ఉన్నట్లు తెలిపారు. చదువుకు వైకల్యం అడ్డు కాదని అనేక ప్రముఖులు స్టీఫెన్ హాకింగ్, జైపాల్ రెడ్డిలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బాగా చదువులో రాణిస్తే తప్పకుండా కష్టాలు తొలగిపోయి మంచి రోజులు వస్తాయని తెలిపారు. డాక్టర్ సంజీవరాయ శర్మ, నికి ఉజిసిక్ ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఇలాంటి విద్యార్థుల కోసం అనేక కార్యక్రమాలు ప్రభుత్వం తీసుకు వచ్చిందని, త్వరలోనే ఆటీం సెంటర్ కూడా ప్రారంభం కానున్నట్లు తెలిపారు. అనంతరం ఎంఈఓ ఏహెచ్ గంగప్ప ఆధ్వర్యంలో ఆ దివ్యంగ విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, జిల్లా సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ దేవరాజ్, కోఆర్డినేటర్ ఆనందబాబు, ఎంఈఓ-2 ప్రసన్నలక్ష్మి , వాచ్ ఎం రంగనాయకులు, సూర్యనారాయణ జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షులు కిష్టప్ప, భవిత టీచర్స్ లలిత, నందిని తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణకు సహకారాలు అందించిన పాంచజన్య శ్రీనివాసులు, దీప్తి లూసీ క్రిష్ణప్పలకు కృతజ్ఞతలు తెలిపారు.

## అక్కడ అంతా రహస్యమే.....!!-వరుస ప్రమాదాలు జరుగుతున్నా స్పందించని అధికారులు

### -ప్రమాదం జరిగితే పక్క రాష్ట్రంలో వైద్యం-వలస కార్మికులకు రక్షణ కరువు

ప్రజాభూమి, హిందూపురం టౌన్






హిందూపురం రూరల్ మండలం తూమకుంట, గోళ్లాపురం పారిశ్రామిక వాడ ఒక రహస్య మాయాలోకం. అక్కడంతా రహస్యమే...! ఉన్నచోట ఉపాధి లేక పొట్టకూటి కోసం ఉపాధికి వచ్చిన వలస కార్మికులు వరుస ప్రమాదాలకు గురవుతున్నప్పటికీ అటు పరిశ్రమల శాఖ, ఇటు కార్మిక శాఖలో కనీస స్పందన కనిపించడం లేదు. ఈ పారిశ్రామిక వాడలో ఉన్న స్టీల్, రసాయన పరిశ్రమల్లో నిత్యం ఏదో ఒక పరిశ్రమలో ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ప్రమాదాల్లో గాయపడిన వారిని స్టీల్ పరిశ్రమల నిర్వాహకులు ఇక్కడ వైద్యం అందిస్తే ప్రమాదాలు జరిగిన విషయం బయటకు వస్తుందని పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రానికి తరలించి వైద్యం అందిస్తున్నారు. తాజాగా గోళ్లాపురం పారిశ్రామిక వాడలోని బ్లూ గోల్డ్ స్టీల్స్ పరిశ్రమలో మంగళవారం మధ్యాహ్నం సమయంలో రోలింగ్ మిల్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న వలస కార్మికుడు అనూప్ ప్రమాదానికి గురై కుడి కాలు విరిగిపోయింది. ఈ విషయంపై పరిశ్రమ మేనేజర్ జుగాల్ ను సంప్రదిస్తే తనకు ఏమీ తెలియదని చెప్పడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ప్రమాదానికి గురైన కార్మికుడు అనూప్ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం గుండా జిల్లాకు చెందిన కార్మికుడిగా తెలిసింది. కార్మిక శాఖ నిబంధనల మేరకు ప్రమాదం జరిగిన వెంటనే హిందూపురం పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం రెఫర్ చేసుకుని వెళ్లాల్సి ఉంది. అయితే ఇలాంటి నిబంధనలను స్టీల్ పరిశ్రమల నిర్వాహకులు ఏమాత్రం పాటించడం లేదు. గత 20 రోజుల క్రితం మీనాక్షి స్టీల్ పరిశ్రమ నిర్వాహకులు భద్రతా ప్రమాణాలు పాటించకపోవడంతో రోలింగ్ మిల్ విభాగంలో పనిచేస్తున్న బీహార్ రాష్ట్రం జమాయి జిల్లా కర్మ గ్రామానికి చెందిన వలస కార్మికుడు జూబ్లాల్ టిఎంటి ఇనుప రాడ్ కడుపులోకి చొచ్చుకుపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. వీరి కుటుంబానికి కాస్త కూస్తో నష్ట పరిహారం అందించి చేతులు దులుపుకున్నారు. ఈ విషయాన్ని ప్రజాభూమి వెలుగులోకి తీసుకురావడంతో ఆ కార్మిక కుటుంబానికి తూమకుంట పారిశ్రామిక వాడ కార్మిక సంఘం నాయకులు స్పందించి న్యాయపరంగా నష్టపరిహారం అందించే విధంగా పరిశ్రమ యాజమాన్యంతో ఒత్తిడి తెస్తున్నారు. ఈ విషయాలన్ని ఆయా పరిశ్రమల నిర్వాహకులు బయటకు పక్కకు ఉన్న గోప్యంగా ఉంచుతున్నారు. అందుకోసమే స్టీల్ పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన వలస కార్మికులను నేరుగా పరిశ్రమ నిర్వాహకులు తీసుకోకుండా కాంట్రాక్టర్ ద్వారా ఉద్యోగంలో నియమించుకుని వలస కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

ఉమ్మడి జిల్లాలోని హిందూపురం రూరల్ మండలంలో ఉన్న తూమకుంట, గోళ్లాపురం పారిశ్రామిక వాడలకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆ గుర్తింపును ఇక్కడ ఉన్న స్టీల్ రసాయన పరిశ్రమల నిర్వాహకుల వల్ల కనుమరుగు అవుతోంది. ఇక్కడ దాదాపు 150 కి పైగా వివిధ పరిశ్రమలు ఉన్నాయి. అందుకోసమే ప్రధానంగా ఉన్న ఈ రెండు శాఖలు ఎప్పుడైనా వారికి ముడుపులు అవసరమైనప్పుడు పరిశ్రమలను తనిఖీ పేరుతో వచ్చి ముడుపులు తీసుకుని వెళ్ళిపోతున్నారే తప్ప ఏ ఒక్క పరిశ్రమ పైన ఇప్పటి వరకు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ప్రమాదాలు సంభవించి ఎంతోమంది అవిటి వాళ్ళు కావడంతో పాటు ఎన్నో కుటుంబాలు ఉన్న పెద్ద దిక్కును కోల్పోయి ఆ కుటుంబాలు రోడ్డున పడుతున్నప్పటికీ అధికారుల్లో చలనం మాత్రం కనిపించడం లేదు. ఇప్పటికైనా మూడుపుల మత్తులో తులతూగుతున్న పరిశ్రమల శాఖ, కార్మిక శాఖ అధికారులు స్పందించి వలస కార్మిక చట్టాన్ని పక్కాగా అమలు చేయడంతో పాటు పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. దీంతోపాటు వివిధ ప్రమాదాలను గాయపడిన కార్మికులకు న్యాయపరంగా నష్టపరిహారాన్ని అందించే విధంగా, ప్రమాదాల్లో గాయపడిన కార్మికుల కుటుంబాలకు కార్మిక చట్టాన్ని అనుసరించి నష్టపరిహారాన్ని అందించే విధంగా చర్యలు తీసుకొని ఆ కుటుంబాలను ఆదుకోవాల్సిన అవసరం ఉంది.

**ప్రమాదాలు సంభవిస్తున్న పట్టించుకోవడం లేదు**

**– రవికుమార్ తూముకుంట పారిశ్రామిక వాడ కార్మిక సంఘం అధ్యక్షులు**

తూమకుంట, గోళ్లాపురం పారిశ్రామిక వాడలో ఉన్న స్టీల్ పరిశ్రమల్లో తరచుగా ప్రమాదాలు సంభవిస్తున్నప్పటికీ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ప్రమాదాలు సంబంధించిన సమయంలో అన్ని ఆధారాలతో ఫిర్యాదు చేస్తున్నప్పటికీ సకాలంలో పరిశ్రమలను తనిఖీ చేసి చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పాటించే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు వలస కార్మిక చట్టాన్ని కఠినంగా అమలు చేయాలన్నారు.

## టిడిపి తోనే అన్ని వర్గాల సంక్షేమం

### -సుపరిపాలనలో తొలి అడుగులో టిడిపి నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



తెలుగుదేశం పార్టీతోనే అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని టిడిపి పార్టీ మండల అధ్యక్షులు హెచ్ఎన్ రాము పేర్కొన్నారు. బుధవా రం తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'సుపరిపాలనకు తొలి అడుగు' కార్యక్రమాన్ని రాము ఆధ్వర్యంలో రూరల్ మండలం బీరేపల్లి పంచాయతీలో నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటింటికి వెళ్ళి ఈ ఏడాది పరిపాలనలో కూటమి ప్రభుత్వం అందించిన పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థ నారాయణ రెడ్డి, అరుణాచలరెడ్డి, మాజీ జడ్పీటీసీ ఆదినారాయణ, ఐటీడీపి రామాంజి, శ్రీరాములు, ప్రదీప్, సర్పంచులు చెక్కిరప్ప, మంజు, హనుమంతు, టి జి నాగరాజు, ఉమాశంకర్ రెడ్డి, ఎంపీటీసీ శివ, మాజీ మాజీ ఎంపీటీసీలు అంజి, ప్రకాష్, రామచంద్ర, శంకర్, మదన్ గోపాల్ రెడ్డి, అంజిన్ రెడ్డి, రషీద్, వెంకటరమణప్ప, బాబు, అదినారాయణప్ప, నగేష్, భరత్ స్వామి, మల్లప్ప, శివప్ప, మూర్తి, వేణు, నంజుండప్ప పాల్గొన్నారు.

## పేకాట రాయులు అరెస్ట్

### రూరల్ ఎస్సై శ్రీనివాసులు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ధర్మవరం మండల పరిధిలోని నాగలూరు గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న సమాచారాన్ని రూరల్ ఎస్సై శ్రీనివాసులు ఆధ్వర్యంలో పేకాట స్థావరంపై దాడి చేసి ఆరుగురు పేకాటరాయలను అరెస్టు చేయడం జరిగిందని రూరల్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, పేకాట రాయల వద్ద రూ.36,600 నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. పేకాట,మట్కా జూదం,ఇతర అసాంఘిక కార్యకలాపాలు చట్టరీత్యా నేరమవుతుందని తెలిపారు ఇలాంటి సంఘటనలు ఎక్కడైనా జరుగుతూ ఉంటే మా పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమాచారమిచ్చిన వారి పేరును గోప్యంగా ఉంచుదామని తెలిపారు.

## బాబు షూరిటీ -మోసం గ్యారంటీ క్యూ ఆర్ కోడ్ ఆవిష్కరణ
### -వైస్సార్సీపీ మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివరెడ్డి



ప్రజాభూమి ,వేముల

మండలం స్థానిక వేముల గ్రామం లో నారా చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో ను గుర్తుక చేస్తూ రికాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో,బాబు షూరిటీ–మోసం గ్యారంటీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. నాగేళ్ళ సాంబశివారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు మేనిఫెస్టో ను గుర్తు చేస్తూ ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు చేసిన మోసాలను ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి వివరిస్తు ప్రజలకు తెలియజేయాలని అన్నారు. సంవత్సర కాలం గడిచిపోయిన ఎటువంటి హామీలను అమలు చేయలేదని, మండలం కన్వీనర్ నాగేళ్ల సాంబశివరెడ్డి, అన్నారు ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కొకటం వెంకట బయపురెడ్డి,ఎంపీపీ చల్ల గంగాదేవి భర్త వైకాపా నాయకుడు చల్ల వెంకట నారాయణ, వైసీపీ మండల సీనియర్ నాయకులు హేమాద్రి రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా యువజన కార్యనిర్వాహక అధ్యక్షులు అధ్యక్షులు, చల్లా సునీల్, సర్పంచ్ నాగప్పకార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## గండి క్షేత్రంలో వాహనాల టోల్ గేట్ కు బహిరంగ వేలం పాట
### - గండి దేవస్థాన ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య





ప్రజాభూమి, చక్రాయపేట

రాయలసీమ జిల్లాలలోనే ప్రసిద్ధి చెందిన గండిక్షేత్రం శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం నందు బుధవారం వాహనాల టోల్ గేట్ కు ఒక సంవత్సరం కాలానికి సంబంధించి బహిరంగ వేలం పాట నిర్వహించినట్లు గండి క్షేత్రం ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య తెలిపారు. ఈ వేలం పాటలో 6 మంది టెండర్ దారులు పాల్గొన్నట్లు తెలిపారు. రూ. 16,10,000 లక్షల రూపాయలకు అలిదెన గ్రామం, వీరపునాయునిపల్లి మండలం కు చెందిన అశోక్ రెడ్డి పాట పాడి దక్కించుకున్నట్లు ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవదాయశాఖ ఇన్స్పెక్టర్ శివయ్య, మాజీ దేవస్థాన చైర్మన్ కల్లూరు వెంకటస్వామి, ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఆలయ సూపరింటెండెంట్ సుభాష్, రవికుమార్ రెడ్డి, మురళీ కృష్ణ, ఆర్కేవ్యాలీ పోలీస్ సిబ్బంది, గండి ఆలయ సిబ్బంది, టెండర్ దారులు పాల్గొన్నారు.

## గండి క్షేత్రంలో హుండీ లెక్కింపు కార్యక్రమం




ప్రజాభూమి, చక్రాయపేట

గండి క్షేత్రం వీరాంజనేయ స్వామి దేవస్థానము నందు బుధవారం హుండీల లెక్కింపు కార్యక్రమం నిర్వహించినట్లు గండి క్షేత్రం ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య తెలిపారు. 34 రోజులకు గాను ఆలయములో వున్న 7 శాశ్వత హుండీలను తెరచి లెక్కించగా అందులో నగదు మొత్తము రూ. 6,55,549.00 లు మరియు మిక్సిడ్ బంగారు వస్తువులు 000.019.000 గ్రాములు, మిక్సిడ్ వెండి వస్తువులు 000.007.000 గ్రాములు, కోవైట్ దినార్లు –11 మరియు అన్నప్రసాద వితరణ హుండీ ద్వారా రూ. 7,453.00 లు వచ్చినట్లు తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో జిల్లా దేవదాయశాఖ అధికారి జి. మల్లికార్జున ప్రసాద్, దేవస్థాన మాజీ చైర్మెన్ కల్లూరు వెంకట స్వామి, ఆలయ ప్రధాన అర్చకుడు వి.కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకుడు వి. రాజారమేష్, చక్రాయపేట ఏపీజీబి బ్యాంకు సిబ్బంది, బందోబస్తు నిమిత్తం ఆర్కేవ్యాలీ పోలీస్ సిబ్బంది, సేవకులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారని ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య తెలిపారు.

## ప్రజల ఆరోగ్య భద్రతకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి
### చాయ్ దుకాణాలను తనిఖీ చేసిన కమిషనర్



ప్రజాభూమి, పులివెందుల

ప్రజల ఆరోగ్యానికి, భద్రతకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని మున్సిపల్ కమిషనర్ రాముడు అన్నారు. బుధవారం మున్సి పల్ కమిషనర్ డి. రాముడు సచివాలయ శానిటరీ సెక్రటరీలతో కలిసి బుధవారం ఉదయం చాయ్ దుకాణాలను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భం గా ఐ.ఎస్. ఐ.మార్క్ కలిగిన టి,కాఫీ పొడులనే వాడాలని షాపు యజమానులకు సూచించారు. అలాగే దుకాణాలలో పరిశుభ్రత, ఆహార పదార్థాల నాణ్యత, లైసెన్సులు తదితర అంశాలను పరిశీ లించారు. కొన్ని టీ దుకాణాలలో లోపాలు కనిపిం చడంతో, వాటిని సరిదిద్దుకోవాలని దుకాణ యజ మానులకు సూచించారు . ఆహార పదార్థాలను పరిశుభ్రంగా ఉంచాలని దుకాణదారులను ఆదేశిం చారు. ప్రజల ఆరోగ్యానికి, భద్రతకు సంబంధిం చిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఆయన తెలిపారు. అనంతరం పట్టణంలోని దుకాణాలను తనిఖీ చేసి ప్లాస్టిక్ కవర్లు వాడరాదు. విక్రయించ రాదని అలా విక్రయిస్తే జరిమానాలతో పాటు కఠిన చర్యలు తప్పవని దుకాణ యజమానులను హెచ్చ రించారు. ఈ సందర్భంగా దుకాణాల తనిఖీలలో ప్లాస్టిక్ కవర్లను స్వాధీనపరుచుకున్నారు.

## ఉచిత దుస్తుల పంపిణీ:




ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్ల మండలంలోని చిత్తా శౌరి రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ సహకారంతో సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్. గీత, తోమాస్ రెడ్డి చిత్తా దంపతుల ఆధ్వర్యంలో వారి ప్రతినిధులు ఎల్. ప్రసాద్ రెడ్డి, జి. శ్రీకాంత్ రెడ్డి లు స్థానిక పోరుమామిళ్ల మండలంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలైన గానుగపెంట, సిద్ధవరం మరియు ప్రాథమికోన్నత పాఠశాలలైన కృష్ణం పల్లె,వెంకట రామాపురం పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికలు 578 మందికి నూతన దుస్తులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని పేద పిల్లలకు కొంత సహాయం అందించాలనే ఉద్దేశంతో ఈ దుస్తుల పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపా ధ్యాయిని, ఉపాధ్యాయులు , విద్యార్థులు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రావణ మాసంలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి - జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్



ప్రజాభూమి, చక్రాయపేట

గండి క్షేత్రం శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం నందు ఈ నెల 25వ తేది నుంచి నిర్వహించబోయే శ్రావణమాస ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు తరలివస్తారని, వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు డాక్టర్ దాసరి రవిశంకర్ బుధవారం గండి క్షేత్రం ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య ను, చైర్మన్ కావలి కృష్ణతేజ ను కోరారు. సుదూర ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తారు కాబట్టి వారికి తాగునీరు, బోజన సౌకర్యం, ప్రాథమిక చికిత్స తదితర సౌకర్యాలు భక్తులకు కల్పించాలని కోరారు. అనంతరం దాసరి రవిశంకర్ మాట్లాడుతూ శ్రావణ మాస ఉత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు తరలివస్తారని తెలిపారు. గండి క్షేత్రంలోని కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటో ఉంచడానికి సహకారం అందించిన ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య కు, గండి ఆలయ పాలకమండలి చైర్మన్ కావలి కృష్ణతేజ కు కృతజ్ఞతలు తెలిపినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మహబుబ్ బాష, శివ సాయినాద్, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

## ఊటుకూరు వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించాలి: కేంద్ర రైల్వే మంత్రికి వినతి పత్రం అందజేసిన ఎంపీ



ప్రజాభూమి, పులివెందుల

కడప రాయచోటి ప్రధాన రహదారిలో ఊటుకూరు వద్ద ఉన్నటువంటి రైల్వే అండర్ బ్రిడ్జిని నిర్మించా లని కేంద్ర రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్ కు బుధవా రం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప రాయచోటి రోడ్డులో ఉన్నటువంటి ఊటుకూ రు, ప్రకృతి నగర్, శాంతినగర్, తదితర ప్రాంతాల వారు రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ఉంటా యన్నారు. రైల్వే అండర్ బ్రిడ్జిని నిర్మిస్తే ప్రకృతి నగర్ లో పాఠశాలలు, కళాశాలలో ఉండటం వల్ల విద్యార్థులకు అనుకూలంగా ఉంటుందని ఆయన రైల్వే కేంద్రమంత్రికి వివరించారు. రాయచోటి రోడ్లో ఫ్లైఓవర్ బ్రిడ్జి ఉన్నప్పటికీ బ్రిడ్జి కింద ఉన్నటువంటి ప్రాంతాలవారికి ఎల్సి 122 వద్ద అండర్ బ్రిడ్జి ఏర్పా టు చేస్తే సర్వీస్ రోడ్లో రాకపోకలకు అనుకూలంగా ఉంటుందని ఆయన కేంద్ర మంత్రికి సూచించారు. అదేవిధంగా చెన్నై – అహ్మదాబాద్ మధ్య నడిచే హంసఫర్ ఎక్స్ప్రెస్ ను కడపలో స్టాపింగ్ ఇవ్వాల ని, తిరుపతి–షిరిడి మధ్య నడుస్తున్న రైలును రోజువారీగా నడవాలని వినతిపత్రం అందజేశారు.

## రాష్ట్రంలో అరాచక పాలన రాజ్యమేలుతుంది : రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి



ప్రజా భూమి ఒంటిమిట్ట:

రాజంపేటలో అన్నమయ్య జిల్లా వైసీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి బుధవారం నాడు మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.రాష్ట్రంలో అరాచక పాలన రాజ్యమేలతాందని అని అన్నారు కూటమి ప్రభుత్వం ప్రతిపక్ష నేతలపై తప్పుడు కేసులు నమోదు చేసి జైలుకు పంపడం హాస్యాస్పదం.రాష్ట్ర ప్రభుత్వం ఇలానే చేస్తూ పోతే రాబోవు రోజుల్లో వాళ్లు కూడా ఇప్పటి నుంచే జైలు సిద్ధం చేసుకోవాలని హెచ్చరించిన హెచ్చరించారు.ప్రజలు కూటమి ప్రభుత్వానికి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే ప్రతిపక్ష పార్టీలపై తప్పుడు కేసులతో వేధిస్తున్నారు.చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన హామీల నెరవేర్చక ప్రజల్లో వ్యతిరేకత వస్తుందని ఉద్దేశంతో డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారు.ప్రభుత్వ వేదింపులు తాళలేక %శ్రూ% అధికారి సిద్దార్థ కౌశిల్ వాలంటరీ రిటైర్మెంట్ ప్రకటించడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం.ఎంపీ మిథున్ రెడ్డికి లిక్కర్ స్కామ్ కు ఏ సంబంధం ఉందని అరెస్ట్ చేశారని ప్రశ్నించారు.మిథున్ రెడ్డికి ఒక ఎంపీ మాత్రమే ప్రభుత్వానికి అతనికి ఏమి సంబంధం,తప్పుడు కేసు పెట్టి అరెస్ట్ చేయడం దారుణం దారుణమని అన్నారు.

## హార్టికల్చర్ హబ్ గా రాయలసీమ తాను రైతునే.. రైతులను మోసం చేస్తే సహించే ప్రసక్తే లేదు
### వ్యాపారస్తులతో మార్కెట్ యార్డ్ సెక్రటరీ కుమ్మక్కు.. ఆరోపించిన రైతులు ఆగ్రహించిన బీటెక్ రవి



ప్రజాభూమి, పులివెందుల

తాను రైతునే రైతులను మోసం చేస్తే సహించే ప్రసక్తి లేదు అని పులివెందుల నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్ర నాథ్ రెడ్డి బీటెక్ రవి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన తెలుగుదేశం నాయకులు ప్రభాకర్ రెడ్డితో కలిసి స్థానిక మార్కెట్ యార్డ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా చీనీ రైతులు పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. చీని వ్యాపారస్తులతో మార్కెట్ యార్డ్ సెక్రటరీ కుమ్మక్కై చీని ధరలను తగ్గిస్తున్నారని, అలాగే మార్కెట్ యార్డులో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఈ సందర్భంగా రైతులు బీటెక్ రవి దృష్టికి తీసుకె ళ్లారు. వ్యాపారస్తులతో కుమ్మక్కైతే సహించే ప్రసక్తి లేదని, యార్డులో అక్రమ వసూళ్లకు పాల్పడ రాద ని సెక్రటరీ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. లైసెన్సు దారులు ఎవరైనా సరే చీనీ కాయల వేలం పాటలో పాల్గొనేలా చూడాలని వ్యాపారస్తులకు మద్దతు తెలపరాదని వారు సెక్రటరీకి సూచించారు. అనం తరం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమ ను హార్టికల్చర్ హబ్ చేసేందుకు సుముఖత చూపా రన్నారు. దూల ఉత్పత్తిలో లింగాల మండలం మొదటి స్థానం సింహాద్రిపురం రెండో స్థానంలో ఉందని అదే రాయలసీమలో హార్టికల్చర్ హబ్ చేయగలిగితే రాయలసీమ అంతా స్థూల ఉత్పత్తి పెరిగే అవకాశం ఉందన్నారు. అలాగే మార్కెట్ యార్డ్ లో చీని రైతుల కోసం కోల్డ్ స్టోరేజ్ కూడా ఏర్పాటు చేయడం జరుగు తుందన్నారు. రైతులకు మేలు చేసేందుకు కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా ముందుంటుందని రైతులు, వ్యాపారస్తులు తమ [illegible] తెలియజేయాలన్నారు. చీని ధరలు నెల రోజుల క్రితం దాదాపు 50 వేల రూపాయలు పలికేవని ఇప్పుడు 15 వేలకు చేరడం జరిగిందన్నా రు. చీనా కాయలు గ్రేడింగ్ చేయడం వలన రైతుల కు లాభాలు చేకూరుతాయి అంటే మార్కెట్ యార్డ్ లేబర్ తో చీనీ కాయలు గ్రేడింగ్ కూడా చేయించడం జరుగుతుందన్నారు. దీంతో రైతులు ఎక్కువగా నష్టపోతారన్నారు. కాబట్టి వ్యాపారస్తులు కూడా సిండికేట్ కాకుండా రైతులకు మద్దతు ధర వచ్చేలా చూడాలన్నారు. అలాగే వేలంపాటలో చీనీ కాయ లు దక్కించుకున్న వ్యాపారస్తులు రైతులకు నగదు ను తొందరగా చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ మెంబర్ మహబూబ్ బాషా, అక్కుల గారి విజయ్ కుమార్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, అన్నా రెడ్డి ప్రసాద్ రెడ్డి తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులుపంట నమోదు తప్పనిసరి
### మండల వ్యవసాయ అధికారి వి. చెన్నా రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మండలంలోని ఈ.కొత్తపల్లి రైతుసేవా కేంద్రం లో మండలవ్యవసాయ అధికారి వి. చెన్నా రెడ్డి ఆధ్వర్యంలోపొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరైతులు డ్రోన్ టెక్నాలజీ ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ ఎకరాలకు పురుగుమందులు పిచికారి చేసుకున్నట్లయితే పెట్టుబడి ఖర్చు తగ్గుతుందని తెలిపారు. ఖరీఫ్ లొ పంటలు సాగు చేసిన రైతులు రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి పంట నమోదు చేయించుకో వాలని తెలిపారు. పంట నమోదుకు సంబందించిన యాప్ అందుబాటులోకి వచ్చిందని ఆయన తెలి పారు. ఖరీఫ్ లొ సాగు చేసిన ప్రతి పంట ను పంట నమోదు చేయాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ మోడల్ మేకర్ యామిని లత రెడ్డి మాట్లాడుతూ అరటి పొలానికి మొక్కకు కావాల్సిన పోషకాల కోసం జీవామృతం తయారీ అక్కడే డెమోగా చేసి రైతులకు చూపించారు. ఈ జీవామృతం తయారీ విధానం 200 లీటర్ల డ్రమ్ము తీసుకు 10 లీటర్ల మూత్రం, 10 కేజీల పేడ,రెండు కేజీల పప్పు దినుసుల పిండి,నల్లబెల్లం గుప్పెడు పుట్ట మట్టి కలిపి ఉదయం సాయంత్రం కర్ర సహాయంతో కలియతిప్పాలి వారం రోజులకు తవారవుతాది వాటిని మన పొలానికి పారించవచ్చు పది శాతం నీటిలో కలుపుకొని పిచ్చికారి చేయవచ్చు అని తెలిపారు. అన్ని రకాల పంటలకు మొక్కకు కావలసిన అన్ని రకాల పోషకాల కోసం ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ మేకర్ యామిని లత, రైతు సేవ కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ ...మోసం గ్యారంటీ
### ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలం
### మున్సిపల్ వైకాపా ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని వైయస్సార్ ఆడిటోరి యంలో బుధవారం మున్సిపాలిటీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా మున్సిపల్ ఇంచార్జి వై. ఎస్ మనోహర్ రెడ్డి హాజరయ్యారు. బాబు షూరిటీ మోసం గారంటీ అనే అంశం పై ప్రజలకు విస్తృత స్థాయిలో వివరించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతున్న చంద్ర బాబు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేయలేదన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు చేసిన మోసాలను ఇంటింటికి వెళ్లి వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జగనన్న ప్రభుత్వం లో ప్రతి ఇంటికి జరిగిన లబ్ధిని వివరించాలన్నారు. పట్టణ అధ్యక్షుడు గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు ఇప్పటికే ఎండగడుతున్నారన్నారు. నిరుద్యోగ భృతి కోసం నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారు అన్నారు. అనంతరం మాజీ చైర్మన్లు చిన్నప్ప, రసూల్, మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు చంద్రబాబు నాయుడు మాయమాటలు నమ్మి మోసపోయారన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందన్నారు. అంతకుముందుగా దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ హఫీజ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చంద్రమౌళి, వాల్మీకి మాజీ డైరెక్టర్ నారాయణ స్వామి, కౌన్సిల ర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు బాల అశ్వర్థ రెడ్డి, రమేష్ నాయుడు, వీరారెడ్డి,నాగరాజు, సంపత్, సోఫాల వీరా, కనక, లక్ష్మి నారాయణ రెడ్డి,తులసిరామిరెడ్డి, శ్రీరామిరెడ్డి, రఘు, శ్రీనివా సులు రెడ్డి గంగన్న, రామమూర్తి రెడ్డి, శ్రీరామ్, రమేష్, రాజేష్, చలపతి, రాయుడు, పాల్గొన్నారు.

## వాహనదారులు లైసెన్సు తప్పనిసరి కలిగి ఉండాలి- ఎస్సై తిరుపాల్ నాయక్



ప్రజాభూమి, వేంపల్లె

వాహనదారులు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండాలని ఎస్సై తిరుపాల్ నాయక్ అన్నారు. బుధవారం స్థానిక పట్టణంలోని కడప రోడ్డు హనుమాన్ జంక్షన్ సర్కిల్, తదితర ప్రాంతాలలో వాహనాలను సిబ్బందితో కలసి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై. తిరుపాల్ నాయక్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ఇంటి నుండి బయటకు వచ్చేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. ప్రతి వాహనదారుడు వాహనం లో వెళ్ళేటప్పుడు రికార్డులు తమ వద్ద వుంచుకోవలని సూచించారు. కార్ డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకొని డ్రైవింగ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రామాంజనేయులు, శ్రీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య స్కూల్ నందుస్మార్ట్ లివింగ్ గ్రీన్ ఇండియామిషన్‌కార్యక్రమం

ప్రజాభూమి మార్కాపురం



చైతన్య స్కూల్ నందుస్మార్ట్ లివింగ్ గ్రీన్ ఇండియామిషన్"కార్యక్రమం విద్యార్థులలో పర్యావరణ అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. దీనికి ప్రిన్సిపాల్ ఆది నారాయణ అధ్యక్షత వహించారు, ఏటీఎం అంజయ్య, సురేంద్ర కోఆర్డినేటర్ వీరాంజనేయులు, టౌన్ శ్రీనివాసులు కృష్ణారెడ్డి హాజరయ్యారు.ముఖ్య సందేశం కార్యకలాపాలు గ్లోబల్ వార్మింగ్ కాలుష్యానికిపరిష్కారంగా చెట్లనునాటాలని ప్రిన్సిపాల్నొక్కి చెప్పారు, ప్రతి విద్యార్థిని ఒక చెట్టును నాటి,దానినిరక్షించాలనికోరారు.విద్యార్థులు ఉత్సాహంగా చెట్లను నాటారు హరితరక్షణ–భవిష్యత్తును కాపాడండి పర్యావరణం మనసంపద వంటినినాదాలతో పర్యావరణ పరిరక్షణపై ప్రజలలో అవగాహన పెంచడానికి స్థానికవీధుల్లోర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణ పట్ల విద్యార్థుల బాధ్యతను విజయవంతంగా హైలైట్ చేసింది ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ఇతర సిబ్బంది సభ్యుల భాగస్వామ్యంతో విజయవంతమైంది.

## సమాచార హక్కు చట్టం-2005 పై అవగాహన సదస్సు

ప్రజాభూమి, తిరుపతి






తిరుపతిలోని యూత్ హాస్టల్ లో ఆంధ్ర ప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం విభాగం వారు సమాచార హక్కు చట్టం–2005 పైన మహిళా సంఘం సభ్యులు, మహిళలకు, రైతులకు ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ విభాగం లో ఉన్నటువంటి ఎలాంటి సమాచారం అయినా తెలుసుకోవాలి అనుకున్న వారు సమాచార హక్కు చట్టం – 2005 నిబంధనల ప్రకారం వారు చలానా కట్టి తగు సమాచార నిమిత్తం అప్లికేషన్ దాకల్ చేసుకున్న వారికి 30 రోజులలోపు వారికి కావాల్సిన సమాచారాన్ని వారికి పోస్ట్ ద్వారా గాని లేదా సంబంధిత డాక్యుమెంట్స్ ద్వారా గాని సమాచారం అందించడం జరుగుతుందని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఏ .షణ్ముగం వివరించారు. ఈ సమాచార హక్కు చట్టం – 2005 ప్రకారం ఎలాంటి సమాచారం అయినా కూడా సంబంధిత డిపార్ట్మెంట్స్ లలో మనం చలనా కట్టి మనకు కావలసిన సమాచారాన్ని 30 రోజుల లోపు తెలుసుకోవచ్చు అని ఈ చట్టం ప్రాముఖ్యత గురించి మహిళా సంఘం సభ్యులకు, మహిళలకు, రైతులకు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కూడా సమాచార హక్కు చట్టం 2005 పైన ఒక రోజు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి వారికి పూర్తిస్థాయిలో ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిపిఎం పట్టాభి రెడ్డి, మహిళా సంఘాల సభ్యులు మహిళలు, రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## తుడా చైర్మన్ ని అభినందించిన అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు..

ప్రజాభూమి, తిరుపతి



తిరుపతి తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అభినందించారు.. ఇటీవల తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తుడా పరిధిలోని తొమ్మిది నియోజక వర్గాలలోని 700 పైగా గ్రామపంచాయతీ కార్యదర్శులకు తుడా అప్రూవల్స్ అనుమతులు, అక్రమ లేఅవుట్స్, అక్రమ భవన నిర్మాణాలు గుర్తింపు అంశాలపై శిక్షణ, అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న అసెంబ్లీ స్పీకర్ శ్రీ అయ్యన్న పాత్రుడు తుడా చైర్మన్ ప్రత్యేకంగా అభినందించారు. ఇలానే కష్టపడి పని చేస్తూ పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పుణ్యక్షేత్రమైన తిరుపతిని మరింత అభివృద్ధి చేయాలని సూచించారు.

## త్రాగునీరు వృథా కాకుండా పైపులైన్ మరమ్మత్తులు చేపట్టండి. కమిషనర్ ఎన్.మౌర్య

ప్రజా భూమి,తిరుపతి



నగరంలోని ప్రజలకు సరఫరా అయ్యే త్రాగునీటి పైపులైన్లు మరమ్మత్తులు చేసి నీరు వృథా కాకుండా అరికట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం నగరంలోని 45 వ వార్డులో ప్రజల నుండి వచ్చిన సమస్యలను కార్పొరేటర్ అనీష్ కుమార్, అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పలుచోట్ల త్రాగునీటి పైప్ లైన్ పగిలి నీరు వృథా అవుతోందని పిర్యాదులు వస్తున్నాయని అన్నారు. ఇంజినీరింగ్ అధికారులు వెంటనే స్పందించి మరమ్మత్తులు చేయించాలని అన్నారు. త్రాగునీటి తో మురుగునీరు కలవకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మురుగునీటి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అన్నారు. కొర్లగుంట ఆరోగ్య ఫార్మసీ వద్ద జరుగుతున్న డ్రైనేజీ కాలువ కాలువ నిర్మాణ పనులను పరిశీలించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ ఆఫీసర్ రవి, ఏసిపి మూర్తి, డి.ఈ.లు రమణ, శిల్ప, శానిటరీ సూపర్ వైజర్ సుమతి ఉన్నారు.

## కిసాన్ డ్రోన్ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి ఏవో

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం మండలంలోని నాయుడు పల్లి ,పెద్ద యాచవరం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారిని బుజ్జి బాయ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం పడిన వర్షాలకు పొలాలు పదునైనందున మెట్ట పంటలు కంది, మినుము సాగు చేసుకోవాలని అని సూచించారు. ప్రధాన పంటగా కందిని అంతర పంటగా మినుముని సాగు చేసుకోవాలని తెలియజేశారు. వాణిజ్యపరమైన పంటలు మిరప ,పొగాకు సాగు విస్తీర్ణాన్ని తగ్గించుకోవాలని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వము అందించినటువంటి కిసాన్ డ్రోన్ పథకాన్ని రైతులకు వివరించారు. ప్రభుత్వం వారు 80 శాతం సబ్సిడీతో మండలానికి ఒక డ్రోన్ ని గ్రూప్ సభ్యులకు అవకాశం కల్పించారు. డ్రోన్ వలన రైతుల తమ పంటలకు పురుగు మందులను పిచికారి చేసుకోవడానికి వీలవుతుందని తెలిపారు. కౌలు రైతులకు సిసిఆర్సి కార్డ్స్, ఖరీఫ్ పంటలకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, ఈ పంట నమోదు గురించి రైతులకి అవగాహన కల్పించారు. ఈ పంట నమోదు చేయించుకోవడం వలన ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రభుత్వం నుంచి క్రాప్ఇన్సూరెన్స్ పొందడానికి, పండించిన పంటను అమ్ముకోవడం కొరకు ఈ పంట నమోదు ఉపయోగపడుతుందని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయుడుపల్లి మరియు పెదయాచవరం వి ఏ ఏ లు ముని కాశయ్య ,గురవయ్య మరియు ఆయా గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది

## చంద్రగిరి కోటను సందర్శించిన రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు..!

**సెప్టెంబర్ నెలలో చంద్రగిరి కోటను మహిళా సాధికారత కమిటీ సభ్యులు సందర్శిస్తారని వెల్లడి..**

**కోట చరిత్రను అసెంబ్లీ స్పీకర్ కు వివరించిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి..**

ప్రజాభూమి, చంద్రగిరి:



సెప్టెంబర్ 14, 15 తేదీలలో తిరుపతి నగరంలో జాతీయ స్థాయి మహిళా సాధికారత కమిటీ సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాలకు దేశంలోని అన్ని రాష్ట్రాల అసెంబ్లీ మహిళా సాధికారత కమిటీ సభ్యులు, పార్లమెంటు మహిళా సాధికారత కమిటీ సభ్యులు, పార్లమెంటు స్పీకర్, రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి ఇతర ప్రముఖులు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో చారిత్రాత్మక కట్టడమైన చంద్రగిరి కోటను మహిళా సాధికారత కమిటీ సభ్యులు సందర్శించనున్నారు. ఈ సమావేశాల ఏర్పాట్లపై తిరుపతికి విచ్చేసిన రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు,తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తో కలిసి చంద్రగిరి కోటను సందర్శించారు. చంద్రగిరి కోట ప్రాశస్త్యాన్ని, విశేషాలను తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి అసెంబ్లీ స్పీకర్ కు వివరించారు,చంద్రగిరి కోటను సందర్శించే మహిళా సాధికారత కమిటీ సభ్యులకు చంద్రగిరి కోటలో మ్యూజికల్ లైట్స్ షోను ఏర్పాటు చేస్తామని అదేవిధంగా ఆ రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు వారికి పసందైనా విందును ఏర్పాటు చేస్తామని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తెలియజేశారు.. దేశం నలుమూలల నుంచి వచ్చే అతిథుల కోసం ఆంధ్ర ఆతిథ్యం అదిరిపోవాలని స్పీకర్ సూచించారు. ఈ సందర్భంగా చంద్రగిరి కోట ఆవరణలో అసెంబ్లీ స్పీకర్ శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడును తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఘనంగా సత్కరించారు. స్థానిక నాయకులు అసెంబ్లీ స్పీకర్ ను తుడా చైర్మన్ ను ఘనంగా సత్కరించారు.

## అక్రమంగా తరలిస్తున్న 9 ఎర్రచందనం దుంగలు పట్టివేత -ఇద్దరు స్మగ్లర్లు అరెస్ట్- లారీ స్వాధీనం

ప్రజాభూమి, తిరుపతి




తిరుపతి – చిత్తూరు జాతీయ రహదారిలో పనపాకం వద్ద చేపట్టిన వాహన తనిఖీల్లో 9ఎర్రచందనం దుంగలు, లారీని స్వాధీనం చేసుకుని, ఇద్దరు స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ జి. బాలిరెడ్డి మార్గనిర్దేశకత్వంలో ఆర్ఎస్ఐ పీ. నరేష్ టీమ్ చిత్తూరు జాతీయ రహదారి పనపాకం సమీపంలోని సి. మల్లవరం క్రాస్ వద్ద వాహనాలు తనిఖీ చేపట్టారు. మంగళవారం రాత్రి ఒక లారీ అటుగా వచ్చి తనిఖీలు చేయడం చూసి అపి చేశారు. అందులో నుంచి ఇద్దరు వ్యక్తులు దిగి పారిపోయే ప్రయత్నం చేశారు. అయితే టాస్క్ ఫోర్స్ పోలీసులు వారిని వెంబడించి పట్టుకున్నారు. వీరిని కర్నాటక వాసులుగా గుర్తించారు. ఆ లారీలో 9ఎర్రచందనం దుంగలు లభించాయి. వారిని దుంగలతో సహా తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. ఎస్ ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఆపరేషన్ లో డీఎస్పీలు శ్రీనివాస్ రెడ్డి, షరీఫ్, ఏసీఎఫ్ జె. శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## బర్డ్ ఆసుపత్రిలోసర్జరీల వెయింటింగ్‌సమయాన్ని తగ్గించేందుకు చర్యలు - టిటిడి చైర్మెన్ బీఆర్ నాయుడు..!

ప్రజాభూమి, చంద్రగిరి:(తిరుపతి)



టిటిడి ఆధ్వర్యంలోని బర్డ్ ఆసుపత్రిలో సర్జరీల సమయాన్ని తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని టిటిడి ఛైర్మెన్ బీఆర్ నాయుడు వైద్యులకు సూచించారు. తిరుపతి శ్రీ పద్మావతీ గెస్ట్ హౌస్ లోని సమావేశ మందిరంలో బర్డ్ ట్రస్ట్ నిర్వహణపై బుధవారం టిటిడి ఈవో జె. శ్యామల రావుతో కలిసి టిటిడి ఛైర్మెన్ సమీక్షించారు. ఈ సందర్భంగా టిటిడి ఛైర్మెన్ బి.ఆర్ నాయుడుమాట్లాడుతూ బర్డ్ ఆసుపత్రికి ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని, గత కొంత కాలంగా బర్డ్ ఆసుపత్రి నిర్వీర్యం అయిందని, తిరిగి పూర్వవైభవం తీసుకురావాలని కోరారు. బర్డ్ లో వైద్య సేవలకు గ్రామీణ ప్రాంతాల రైతులకు, నిరుపేదలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. సర్జరీలకు వెయిటింగ్ సమయాన్ని తగ్గించేందుకు అవసరమైన మౌళిక సదుపాయాలు, వైద్యులు, సిబ్బంది, మందులు, పరికరాలను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. మోకాలి మార్పిడి, తదితర శస్త్ర చికిత్సలకు ఉపయోగించే అవసరమైన విదేశీ పరికరాలను మరింత నాణ్యంగా ఉండే వాటిని ఎంపిక చేసుకుని భారతీయ ధరలకు అనుగుణంగా సేకరించాలని సూచించారు.ఈ సందర్భంగా టిటిడి ఈవో జె. శ్యామల రావు మాట్లాడుతూ, శ్రీ పద్మావతీ చిన్న పిల్లల హృదలాయంలో చిన్న పిల్లల హార్ట్ ఆపరేషన్లకు దాతలు విరాళం ఇచ్చే ఆపన్న హృదయ స్కీం ఉందని, అదే విధంగా బర్డ్ లో కూడా పేద వర్గాల వారికి సర్జరీలు చేసేందుకు దాతల నుండి విరాళం సేకరించే అంశంపై టిటిడి జేఈవో, ఎఫ్.ఏ అండ్ సీఏవో, బర్డ్ డైరెక్టర్ సంయుక్తంగా నివేదిక తయారు చేయాలని సూచించారు. బర్డ్ ఆసుపత్రిని అందరికి అందుబాటులో ఉండేలా తయారు చేయాలన్నారు. అవసరమైన అధునాతన పరికరాలను నిబంధనల ప్రకారం కొనుగోలు చేయాలన్నారు.ఈ సందర్భంగా డైరెక్టర్ డా. జి. జగదీశ్ మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలకు సర్జరీలను తక్షణం చేస్తున్నామని, జాయింట్ రీప్లేస్మెంట్ లకు ఏడాది సమయం పడుతోందని వివరించారు. బర్డ్ ఆసుపత్రి ప్రారంభం నుండి నేటి వరకు చేపట్టిన కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు నన్నపనేని సదాశివరావు, టి. జానకి దేవి, వర్చువల్ ద్వారా డా. అదిత్ దేశాయ్, జేఈవో వి. వీరబ్రహ్మం, ఎఫ్ఏ అండ్ సీఏవో ఓ. బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధులకు ఘన నివాళి

ప్రజాభూమి, వేంపల్లె



జాతీయోద్యమ నాయకులలో అగ్ర భాగాన నిలిచే బాలగంగాధర్ తిలక్ మరియు విప్లవ యోధులలో ఒకరైన చంద్రశేఖర్ ఆజాద్ జయంతి ఉత్సవాలను బుధవారం స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్లు మరియు చరిత్ర శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఓబులరెడ్డి అధ్యక్షత వహించగా, కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సతీష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఎం ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ దేశభక్తుల ను స్మరించుకోవడం అంటే వారి ఆశయాలను ఆలోచనలను కార్యరూపంలో పెట్టడానికి మనం ముందుంటామని భావించాలని యువతను ఉద్దేశించి మాట్లాడారు.ముఖ్య అతిథి డాక్టర్ సతీష్ మాట్లాడుతూ బాలగంగాధర తిలక్ మరియు చంద్రశేఖర్ ఆజాద్ ఇద్దరూ విధానాలు వేరుగా ఉన్నప్పటికీ భారత స్వాతంత్రోద్యమం కొరకు వారు నిర్వహించిన పాత్ర అనిర్వచనీయమని పేర్కొన్నారు. అనంతరం ముఖ్య వక్తగా చరిత్ర శాఖ అధ్యాపకులు డాక్టర్ బాలకొండ గంగాధర్ మాట్లాడుతూ భారత జాతిపిత మహాత్మా గాంధీకే ఆదర్శంగా మరియు ఆత్మీయంగా నిలిచిన వ్యక్తి బాలగంగాధర తిలక్ అని, బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా తిలక్ ప్రయోగించిన శివాజీ ఉత్సవాలు గణేష్ ఉత్సవాలు ఆకాడాల ఏర్పాటు భారతీయుల్లో మొట్టమొదటిసారిగా జాతి ఉద్యమం రావడానికి కారణమైనయని ప్రసంగించెను. విప్లవ నాయకుల్లో ఒకడైన చంద్రశేఖర్ ఆజాద్, సహచరులు భగత్ సింగ్ రాజగురు రాజు సుకుదేవులు సహాయముతో అనేక విప్లవాత్మక చర్యల ద్వారా బ్రిటిష్ వారిలో భయాన్ని సృష్టించారని పేర్కొన్నాడు. ఇంకను కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి డాక్టర్ మల్లేశ్వరమ్మ మాట్లాడుతూ దేశభక్తుల పుణ్యమా అనే నేడు మనం స్వతంత్ర ఫలాలను అనుభవిస్తున్నామని వారి యొక్క ఆశయాలు ఆలోచనలు నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. తదనంతరం రాజనీతి శాస్త్ర శాఖ అధ్యాపకులు ప్రసాద్ ప్రసంగిస్తూ బాల గంగాధర్ తిలక్ చంద్రశేఖర్ ఆజాద్ లు స్వాతంత్రోద్యమంలో నిర్వహించిన కార్యక్రమాలను వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జూలై 25, 26వ తేదీలలో టీటీడీ జూనియర్ కళాశాలల్లో ప్రవేశానికి స్పాట్ అడ్మిషన్లు

ప్రజాభూమి, చంద్రగిరి:(తిరుపతి)

టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీ వేంకటేశ్వర జూనియర్ కళాశాల, శ్రీ పద్మావతి జూనియర్ కళాశాలల్లో 2025–26 విద్యా సంవత్సరం ప్రవేశానికి జూలై 25, 26వ తేదీలలో ఉదయం 8 గంటలకు ఆయా కళాశాలల్లో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు టీటీడీ ఒక ప్రకటనలో తెలిపింది. టీటీడీలో విధులు నిర్వహిస్తున్న రెగ్యులర్ ఉద్యోగుల పిల్లలు, బాలమందిర్ పిల్లలు, సీటు వచ్చి వివిధ కారణాలతో మూడు విడతలలో కౌన్సెలింగ్‌కు హాజరు కానివారు, తిరుపతిలోని స్థానిక విద్యార్థి, విద్యార్థునులకు ప్రాధాన్యత ఉంటుంది. జూలై 25న 550 పైబడి మార్కులు వచ్చిన విద్యార్థులు, జూలై 26న 450 మార్కులు కంటే తక్కువ వచ్చిన విద్యార్థులు హాజరు కావచ్చు. కళాశాలలో మార్కుల ప్రాతిపదికన ప్రాధాన్యత ప్రకారం సీట్లు కేటాయిస్తారు. హాస్టల్ వసతి స్పాట్ అడ్మిషనుల వారికి కేటాయించరు, కావున ఈ విషయాన్ని విద్యార్థులు గమనించగలరు. ఇదివరకే http://admissions%.%tirumala.org ద్వారా దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు, సంబంధిత కళాశాలలో సీట్లు మాత్రమే కావాల్సివారు, ధ్రువీకరణపత్రాలు, ఫీజులతో నేరుగా సంబంధిత జూనియర్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లకు హాజరుకావాల్సి ఉంటుంది.

## 'బాబు షూరిటీ - మోసం గ్యారెంటీ'ని విజయవంతం చేద్దాం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



వైకాపా నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో వ్యవహరించి 'బాబు షూరిటీ మోసం గ్యారంటీ' కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని వైకాపా నేత గుడ్డంపల్లి వేణు రెడ్డి సూచించారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని ఎనిమిదో వార్డుకు చెందిన పార్టీ శ్రేణులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వేణురెడ్డి మాట్లాడుతూ, వార్డులో అందరూ కలిసికట్టుగా పార్టీ బలోపేతం పని చేయాలని సూచించారు. 'బాబు షూరిటీ – మోసం గ్యారెంటీ' రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. అలాగే త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పట్టణంలోని అన్ని వార్డులను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునేలా ఇప్పటినుండే కార్యాచరణ ఏర్పాటు చేసుకోవాలని శ్రేణులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## భవితా సెంటర్లో దివ్యాంగులకు .ట్రై సైకిళ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని జడ్పీ బాయ్స్ హై స్కూల్ లో ఉన్న భవిత సెంటర్లో దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, అందులకు పరికరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ఎంత లోటు బడ్జెట్ లో ఉన్న సంక్షేమ ఫలాలను ప్రజలకు అందిస్తున్నామని కానీ వైసీపీ నాయకులు తమపై బురద జల్లే కార్యక్రమం చేపట్టారని 6 సూపర్ సిక్స్ హామీలలో ఇప్పటికే నాలుగు హామీలను అమలు చేశామని త్వరలోనే మిగతావి పూర్తి చేస్తామని అన్నారు.ఇప్పటికైనా ప్రజలు పనిచేసే తెలుగుదేశం ప్రభుత్వం ను ఆదరించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మరియు ఎంఈఓ రాందాస్ నాయక్ ల పాల్గొన్నారు

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY RNI.NO:APTEL/25/A1220 CELL: 9502116677